epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 86 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 11 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |






## బంగ్లాలో ఆగని దాడులు

దుండగుల దాడిలో మరో హిందువు హత్య

4

## ఇరాన్‌లో ముదురుతున్న అల్లర్లు

కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిక

ఆందోళనకారులను దేశ శత్రువులుగా పరిగణిస్తామని ప్రకటన

4



గత రెండు వారాలుగా ఇరాన్‌లో రగులుతున్న ప్రభుత్వ వ్యతిరేక జ్వాలలు అంతకంతకూ ఉధృతమవుతుండగా, ఆందోళనకారులపై అక్కడి ప్రభుత్వం కఠిన వైఖరితో ముందుకెళ్తోంది. నిరసనల్లో పాల్గొంటే దేశద్రోహులుగా పరిగణించి మరణశిక్షలు విధిస్తామని హెచ్చరిస్తూనే, మరోవైపు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెంచేసింది. ఈ నేపథ్యంలో మీరు అడిగినట్లు మంచి లీడ్‌తో వార్తా కథనం కింద ఉంది.

4

## సాంకేతికత పెరిగినా మానవీయత మరవొద్దు

యంత్రాలనే నమ్ముకోకుండా ప్రజల నాడి పట్టుకోవాలని హితవు

### హెచ్ఐసీసీలో జరిగిన 'ఫెలోస్ ఇండియా' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి



- ప్రజారోగ్య సంరక్షణకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని స్పష్టీకరణ
- హెల్త్ పాలసీల రూపకల్పనలో వైద్యుల సలహాలు తీసుకుంటాం
- పాఠశాల విద్యార్థులకు సీపీఆర్ నేర్పించాలని పిలుపు
- నేను సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌ను: సీఎం
- లైఫ్ సైన్సెస్, ఫార్మా హబ్‌గా హైదరాబాద్ ఎదుగుదల
- తెలంగాణ గ్లోబల్ హెల్త్ హబ్‌గా మారాలని ఆకాంక్ష


**హైదరాబాద్, జనవరి 10:** వైద్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినప్పటికీ, వైద్యులు తమ సామాజిక బాధ్యతను, మానవీయ కోణాన్ని విస్మరించవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫెలోస్ ఇండియా' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్య వృత్తి కేవలం చికిత్సకే పరిమితం కాకూడదని, అది సమాజ సేవలో అంతర్భాగమని గుర్తుచేశారు. ప్రస్తుతం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, వైద్యులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. అయితే కేవలం యంత్రాలు, రిపోర్టుల మీదనే ఆధారపడకుండా ప్రజల నాడి పట్టుకోవడం కూడా అంతే ముఖ్యమని హితవు పలికారు. రోగిని మానసికంగా అర్థం చేసుకుని వైద్యం అందించాలని, గుండె జబ్బుల నివారణలో అందరూ భాగస్వాములు

మిగతా 3 లో



## రాజధానిపై ఇంకా వైసీపీ విషం

### జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు



వివరాలు 5వ పేజీలో

- నదీ తీరాల్లోనో నాగరికత వెల్లి విరిసింది
- సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది
- గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే
- రెండు తెలుగు రాష్ట్రాలు నీటి కోసం గొడవ పడొద్దన్న చంద్రబాబు
- పట్టిసీమతోనే రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి
- గత ప్రభుత్వం రూ.900 కోట్ల బిల్లులు చేసుకుందని ఆరోపణ

మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు నాగరికత గురించి తెలిస్తే నదుల గురించి ఇలా దుష్ప్రచారం చేయరని, అసలు సింధు నాగరికత ఎలా ఏర్పడిందో తెలుసుకుంటే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలైన దేశ రాజధాని ఢిల్లీ, లండన్ వంటివన్నీ నదీ తీరాల వెంబడే అభివృద్ధి చెందాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

## వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చించడం బాధాకరం

*నిరాధార వార్తలతో అధికారుల ఆత్మస్థైర్యం దెబ్బతీయవద్దు*

- మహిళా ఐఏఎస్‌పై తప్పుడు కథనాలు హేయం
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

3



## మహిళా అధికారిపై తప్పుడు రాతలు హేయం

కొడుకు పోయినప్పుడే నేను సగం చచ్చిపోయా.. మానసికంగా వేధించవద్దు

3

కుటుంబాలను ఇబ్బంది పెట్టొద్దని మంత్రి కోమటిరెడ్డి హితవు




## పట్టణాలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం

నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం

02





02

## తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న జనసేన




## దగ్గు మందుపై నిషేధం

ఆల్మంట్ కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశం

.. వివరాలు 3వ పేజీలో

## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

- చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి
- మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి
- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్

వివరాలు 4వ పేజీలో



# పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్



- ముున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం
- నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం

**హైదరాబాద్, జనవరి 10:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి? ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరఫున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత, శాసనసభ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు పలు అంశాలపైన నేతలకు దిశా నిర్దేశర చేశారు. కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్ రావు నేతలకు వివరించారు. ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు వివరించారు. ప్రభుత్వం పైన క్షేత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని పార్టీకి అనుకూల వాతావరణ ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.

# తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

## ముున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న జనసేన

**హైదరాబాద్, జనవరి 10:** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది. శనివారం ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ, రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ, తెలంగాణలోని సాధ్యమైనన్ని మున్సిపల్ స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలోకి దించుతామని పార్టీ స్పష్టం చేసింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే తన కార్యచరణను ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీరమహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని పార్టీ పిలుపునిచ్చింది. ఈ ఎన్నికల ద్వారా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఆయన భావజాలాన్ని తెలంగాణలోని ప్రతి ఇంటికీ చేరవేయడమే ప్రధాన ఉద్దేశ్యమని జనసేన వెల్లడించింది. పవన్ కళ్యాణ్ కి తెలంగాణ ప్రాంతం పట్ల ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని ప్రజలకు వివరించి, రాష్ట్రంలో ఒక సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే ఈ పోటీ వెనుక ఉన్న అసలు లక్ష్యమని పార్టీ తన ప్రకటనలో వివరించింది. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన ఎంట్రీ ఇవ్వడంతో తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారనున్నాయి. 2019 ఎన్నికలలో నేరుగా ఆంధ్రప్రదేశ్ లో పోటీ చేసినా, కేవలం ఒక సీటు మాత్రమే గెలిచింది. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, బీజేపీతో కలిసి కూటమి స్థాపించి, 21 సీట్లకు గాను 21 సీట్లు గెలిచి వందశాతం స్ట్రైక్ రేటు సాధించించి. జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందింది.

# అంబర్‌పేట ఎస్సై భానుప్రకాశ్ రెడ్డి అరెస్టు

## సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ కేసులోనూ దర్యాప్తు






**హైదరాబాద్, జనవరి 10:** హైదరాబాద్ అంబర్‌పేట ఎస్సై భానుప్రకాశ్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. చోరీ కేసులో రికవరీ చేసిన సొమ్మును వాడుకున్న కేసులో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అతను రిమాండ్‌లో ఉన్నట్లు సమాచారం. మరోవైపు సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ కేసులోనూ దర్యాప్తు కొనసాగుతోంది. అంబర్‌పేట ఎస్ఐ భానుప్రకాశ్‌కు సంబంధించిన 9 ఎంఎం సర్వీస్ రివాల్వర్ మిస్సింగ్ వ్యవహారం ఇప్పటికీ కొలిక్కి రాలేదు. విజయవాడలో ఓ లాడ్జిలో తాను చదువుకునే పుస్తకాల దగ్గర పెట్టుకున్నప్పుడు అది మిస్ అయిందంటూ ఎస్ఐ చెప్పడంతో హైదరాబాద్ పోలీసులు విజయవాడలోని లాడ్జి, అందులో పనిచేసే బాయ్స్, హోటల్ యజమానిని ప్రశ్నించారు. సీసీటీవీ ఫుటేజ్ కూడా పరిశీలించారు. తుపాకీకి సంబంధించిన ఆనవాళ్లు కనిపించలేదు.. అసలు ఆ తుపాకీ వ్యవహారమేంటో తమకు తెలియదని లాడ్జి యాజమాన్యం చెప్పినట్లు సమాచారం. బెట్టింగ్ బాబు భాను ప్రకాశ్ తన జల్సాల కోసం తుపాకీని అమ్మేశాడంటూ ఆయన బ్యాచ్‌మేట్స్ చెప్పుకుంటున్నారు. తాను ట్రైనింగ్ తీసుకునే సమయంలో కూడా విపరీతంగా బెట్టింగ్ ఆడేవాడని, ఆ తర్వాత తన ఇంట్లో బంగారం తీసుకొచ్చి కూడా బెట్టింగ్‌లో పెట్టాడని ఆయన సహచరులు చెప్పారు. ఏపీలో తనకు పీసీబీలో ఉద్యోగం వచ్చిన తరువాత అందులో జాయిన్ కావాలంటే ఇక్కడ ఎన్‌ఓసీ తీసుకోవాలని అందుకోసం ఇక్కడకు వచ్చి తన డ్రాలో చూసుకుని రివాల్వర్ కనిపించడం లేదని చెప్పడం, ఆ తర్వాత తన వెంటనే తీసుకెళ్లి తుపాకీని విజయవాడ లాడ్జి మరిచిపోయినట్లు చెప్పడం.. ఇలా పొంతన లేని మాటలతో కాలయాపన చేస్తున్నారు.. టాస్క్‌ఫోర్స్‌ను ఉరికిస్తున్నారు తప్ప అసలు రహస్యం ఇప్పటికీ భానుప్రకాశ్ నోటివెంట బయటకు రావడం లేదు. ఇప్పటికే ఆ తుపాకీ ఎన్ని చేతులు మారిందనేది ప్రస్తుతం పోలీస్‌శాఖలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా తుపాకీ కుదువ పెట్టి మొదట్లో ఐదు లక్షలు తెచ్చుకున్న తర్వాత మళ్లీ పైసల కోసం వెళ్తే అది అమ్మేస్తానని చెప్పడంతో ఆ తుపాకీని రాయలసీమ గ్యాంగ్స్‌కు అమ్మేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇందులో ఎంత నిజముందో తెలుసుకోవడానికి పోలీసులు ప్రయత్నించినా చిన్న క్లూ కూడా దొరకడం లేదని ఓ సీనియర్ ఆఫీసర్ చెప్పారు. అసలు సర్వీస్ రివాల్వర్ విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా అంటూ పోలీసులే మాట్లాడుకుంటున్నారు. మరోవైపు సస్పెన్షన్‌కు గురైన అధికారుల నుంచి సర్వీస్ గన్స్ స్వాధీనం చేసుకోవడం లేదని తెలుస్తుంది. 9ఎంఎం పిస్టల్‌కు సంబంధించి బుల్లెట్లు కూడా బయట దొరకవని పోలీసులు అనుకుంటున్నారు. ఏదేమైనా గన్ మిస్సింగ్ వ్యవహారం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది.

# చిన్నకోడూరు మండలంలో విషాద ఘటన

## చెక్ డ్యామ్‌లో పడి ఇద్దరు బాలలు, మహిళ మృతి



**సిద్దిపేట, జనవరి 10:** సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు మండలంలో విషాదం చోటుచేసుకుంది. కస్తూరిపల్లిలో చెక్ డ్యామ్‌లో పడి ముగ్గురు మృతి చెందారు. ఇద్దరిని రక్షించబోయి మహిళ కూడా మృతి చెందారు. ఐదు రోజుల క్రితం బతుకుదెరువు కోసం బిహార్ నుంచి వచ్చిన రెండు కుటుంబాలు కస్తూరిపల్లిలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం కిరణ్ కుమార్ (12), బిర్జు (6) చెక్ డ్యామ్ వద్ద స్నానం చేసేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు ఇద్దరూ నీటిలో పడిపోయారు. ఇది గమనించిన ఉమాదేవి (32) వారిని రక్షించబోయి తానూ నీటిలో పడిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో ముగ్గురి మృతదేహాలను బయటకు తీయించారు. మృతుల్లో తల్లి, కుమారుడు ఉన్నారు.

# పంజాగుట్ట ఆలయంలో బండి పూజలు

## మోదీ గోత్రనామాలతో అర్చన



**హైదరాబాద్, జనవరి 10:** పంజాగుట్టలో ఉన్న శ్రీదుర్గా భవాని ఆయలంలో కొలువైన దుర్గామల్లేశ్వర స్వామిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోత్రనామాలతో ఆయన అర్చన చేయించారు. ఆలయ కమిటీ కేంద్ర మంత్రిని శాలువాతో సన్మానించింది. ఆలయంలో కొలువైన దుర్గాభవాని అమ్మవారు, మేధా దక్షిణామూర్తి స్వామిని కూడా ఆయన దర్శించుకుని పూజలు చేశారు. కేంద్ర మంత్రిని పూలమాల, శాలువాతో ఆలయ కమిటీ సత్కరించింది. సుమారు 15 నిమిషాల పాటు శ్రీదుర్గాభవాని ఆలయంలో కేంద్ర మంత్రి గడిపారు. సోమనాథ్ ఆలయంపై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన సందర్భంగా బీజేపీ పార్టీ సోమనాథ్ స్వాభిమాన్ పర్వం నిర్వహిస్తోంది. వెయ్యేళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఆ ఆలయం ఇప్పటికీ సగర్వంగా, వైభవోపేతంగా నిలబడింది. అయితే ఆలయ పునర్ నిర్మాణం చేపట్టి 75 ఏళ్లు అవుతున్నది. 1951లో ఆ ఆలయాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో భక్తుల కోసం తెరిచారు.

# శ్రీవారిని దర్శించుకున్న తలసాని



**తిరుమల, జనవరి 10:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం తన కుటుంబసభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి దర్శనం అనంతరం బయటికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని తలసాని ఆకాంక్ష వెలిబుచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# హార్వర్డ్ వర్సిటీ కాన్ఫరెన్స్‌కు కెటిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 10:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే 23వ ఎడిషన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం లభించింది. హైదరాబాద్, తెలంగాణపై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తిని పెంపొందించడంలో కేటీఆర్ కీలక కృషికి గానూ ఈ ఆహ్వానం అందినట్లుగా నిర్వాహకులు తెలిపారు. హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో ఈ కాన్ఫరెన్స్ జరగనుంది. ది ఇండియా వి ఇమాజిన్ అనే థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు భారత్, దక్షిణాసియా దేశాలకు చెందిన విద్యార్థులు, ప్రొఫెసర్లు, వ్యాపారవేత్తలు, పాలసీ మేకర్స్, సాంస్కృతిక రంగ నిపుణులు హాజరుకానున్నారు. గతంలో ఈ సదస్సుల్లో నీతా అంబానీ, నితిన్ గడ్కరీ, జైరాం రమేశ్, అజీమ్ ప్రేమ్‌జీ వంటి ప్రముఖులు హాజరై ప్రసంగించారు. తాజాగా కేటీఆర్‌కు కూడా ఈ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం అందడం విశేషం. తెలంగాణను టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో కేటీఆర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ ఆహ్వానం అందిందని నిర్వాహకులు ప్రెస్‌నోట్‌లో తెలిపారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లో తొలి రోజు జరగబోయే సదస్సులో పాలన, అభివృద్ధి, పబ్లిక్ పాలసీలపై చర్చ జరగనుంది. ఇక రెండో రోజు హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో బిజినెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, గ్లోబల్ ఎకానమీ అంశాలపై చర్చ జరగనుంది. రెండో రోజు జరిగే ఈ సమావేశంలోనే కేటీఆర్ ప్రసంగించనున్నారు.

# ఏకశిల వెంచర్‌లో ఉద్రిక్తత

## పోలీసుల ముందే పరస్పర దాడులు

**మేడ్చల్, జనవరి 10:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ రెవెన్యూ పరిధిలో ఏకశిలా వెంచర్‌లో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల సమక్షంలోనే ఇరువర్గాల పరస్పర దాడులతో ఆ ప్రాంతం రణరంగంలా మారింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గత కొన్నాళ్లుగా ఏకశిలా ప్లాట్ల యజమానులు, ఏకశిల భూములను కొనుగోలు చేసిన స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ మధ్య గొడవలు జరుగుతున్నాయి. ప్లాట్ యజమానులను అక్కడికి వెళ్లనీయకుండా.. ఏకశిలా వెంచర్ చుట్టూ వెంకటేష్ అనుచరుల పహారా ఉండేది. యాజమానులను భయభ్రాంతులకు గురిచేసి, దౌర్జన్యానికి దిగడంతో వెంకటేష్ అనుచరులపై పోచారం పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదయ్యాయి. కొంతకాలం పోచారం పోలీసులు ఏకశిలా వెంచర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పికెటింగ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏకశిలా వెంచర్‌లో సర్వే కోసం వచ్చిన అధికారులను ఎ÷-లాట్ల యజమానులు అడ్డుకుని, ఆందోళనకు దిగారు. శనివారం ఏకశిలా ప్లాట్ల యజమానులు కొందరు అక్కడికి వెళ్లగా.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనుచరులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి అదుపు చేసేందుకు వచ్చిన పోచారం పోలీసుల ఎదుటే ఇనుప రాడ్లతో దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాలు పోచారం, మేడిపల్లి పీఎస్‌లలో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి.

# సాంకేతికత పెరిగినా మానవీయత మరవొద్దు

మొదటి పేజీ తరువాయి

కావాలని కోరారు. రాష్ట్రంలో ప్రజారోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆరోగ్య విధానాలను మరింత బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయి అనుభవం ఉన్న వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వైద్యులు తమ అమూల్యమైన సూచనలు అందిస్తే విధాన నిర్ణయాల్లో పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రాణరక్షణ కోసం ప్రభుత్వం, వైద్యులు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. గుండెపోటు మరణాలను నివారించేందుకు పాఠశాల స్థాయి నుంచే చర్యలు చేపట్టాలని సీఎం అభిప్రాయపడ్డారు. వైద్యులు స్వచ్ఛందంగా పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు సీపీఆర్ నేర్పిస్తే, భవిష్యత్తులో అనేక ప్రాణాలు కాపాడవచ్చని విశ్లేషించారు. ఈ సందర్భంగా సీఎం చమత్కరిస్తూ.. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ, సమాజంలోని సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని




వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరం లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతోందని, వైద్య రంగంలోనూ తెలంగాణ అత్యుత్తమంగా నిలవాలని ఆకాంక్షించారు.

# తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి



- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి

**న్యూఢిల్లీ, జనవరి 10:** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయన రాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్‌ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# భక్తుల సంఖ్యకు అనుగుణంగా మేడారంలో మెడికల్ క్యాంపులు

**తక్షణ సేవలు అందించేలా ప్రణాళిక**

**వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం**

**హైదరాబాద్, జనవరి 10:** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ÷ాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించా మన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

# పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

**దగ్గర నుంచి రివాల్వర్‌తో కాల్చిన దుండగులు**

**న్యూఢిల్లీ,జనవరి 10:** ఒక పక్క బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులతో ఆందోళన వ్యక్తమవుతుంటే.. ఇప్పుడు పాకిస్తాన్ లో కూడా హిందువును కాల్చి చంపారు. గతవారం పాకిస్తాన్ లో కైలాష్ కోహ్లి (25) అనే యువకుడిని దుండగులు అతి సమీపంనుంచి కాల్చి చంపారు. ఈ ఘటన పాకిస్తాన్లోని, సింధ్ ప్రావిన్స్, బదిన్ జిల్లా తల్హార్ తహసిల్ పరిధిలో జనవరి 4న జరిగింది. పోలీసులు, మీడియా కథనం ప్రకారం.. హిందువైన కైలాష్ స్థానికంగా వ్యవసాయం చేస్తూ ఉండేవాడు. అతడు సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా ఉండేవాడు. అక్కడి హిందువులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. గళమెత్తేవాడు. దీంతో అతడికి స్థానిక నాయకుడిగా గుర్తింపు ఉంది. ఈ క్రమంలోనే అతడిని ఈ నెల 4న గుర్తు తెలియని వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. బుల్లెట్లు అతడి ఛాతీలో దిగడంతో కైలాష్ అక్కడికక్కడే మరణించాడు. అతడి హత్య జరిగినప్పటి నుంచి అక్కడి హిందువుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇటీవల మరింత ఉధృతంగా ఆందోళన చేస్తున్నారు. బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్ చేశారు. కైలాష్ మృతికి న్యాయం చేయాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వరుసగా రెండు రోజులనుంచి నిరసనలు కొనసాగుతున్నాయి.



# మహిళా అధికారిపై తప్పుడు రాతలు హేయం

**కొడుకు పోయినప్పుడే నేను సగం చచ్చిపోయా.. మానసికంగా వేధించవద్దు**

**కుటుంబాలను ఇబ్బంది పెట్టొద్దని మంత్రి కోమటిరెడ్డి హితవు**

**హైదరాబాద్, జనవరి 10:** కొందరు మంత్రులు, మహిళా ఐఏఎస్ అధికారిని లక్ష్యంగా చేసుకుని వస్తున్న వార్తలను రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో, కొన్ని ఛానళ్లలో మహిళా అధికారులపై అసభ్యకరమైన భాషలో వార్తలు రాయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి ఐఏఎస్, ఐపీఎస్ స్థాయికి వచ్చిన వారిపై ఇలాంటి అభాండాలు వేయడం సరికాదని, ఇది వారి కుటుంబాలను తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని హితవు పలికారు. అధికారుల బదిలీలు పూర్తిగా ముఖ్యమంత్రి పరిధిలోని అంశమని, జిల్లా మంత్రులకు చెప్పి సీఎం బదిలీలు చేయరని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయడానికే ఇదంతా ఓ కుట్రలా జరుగుతోందని, తప్పుడు వార్తలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తన వ్యక్తిగత జీవితంలోని విషాదాన్ని గుర్తుచేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. "నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయాను. నన్ను ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. దేవుడంటే నాకు నమ్మకం ఉంది, తెలిసి నేను ఏ తప్పు చేయను. ఒకవేళ తప్పు చేస్తే దేవుడే శిక్షిస్తాడు. కేవలం రాజకీయ విమర్శలు ఉంటే భరిస్తాం కానీ, కుటుంబ సభ్యులు బాధపడేలా వ్యక్తిగత దూషణలు చేస్తే ఎలా?" అని కోమటిరెడ్డి ప్రశ్నించారు. నిరాధారమైన ఆరోపణలు చేసేముందు నిజానిజాలు పరిశీలించుకోవాలని సూచించారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు అంశంపై మంత్రి స్పందిస్తూ, ఆ వ్యవహారంతో తనకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. పుష్ప సినిమా రిలీజ్ సమయంలో ఒక మహిళ చనిపోవడం తనను కలిచివేసిందని, అప్పటి నుంచి సినిమా ఇండస్ట్రీ విషయాలను పట్టించుకోవడం మానేశానని తెలిపారు. టికెట్ల పెంపు కోసం తన వద్దకు రావొద్దని చెప్పానని, తాజా పెంపు దస్త్రాలపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. సంక్రాంతి ప్రయాణాల గురించి మంత్రి వివరిస్తూ, ఈసారి పండుగకు సుమారు 12 లక్షల వాహనాలు హైదరాబాద్ నుంచి వెళ్లే అవకాశం ఉందని అంచనా వేశారు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు టోల్ చార్జీలు లేకుండా గేట్లు ఎత్తేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. జాతీయ రహదారులపై ప్రతి 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచామని, అత్యవసరమైతే క్షతగాత్రులను తరలించడానికి హెలికాప్టర్ సేవలను కూడా వినియోగిస్తామని మంత్రి వెల్లడించారు.



# వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చించడం బాధాకరం

**నిరాధార వార్తలతో అధికారుల ఆత్మస్థైర్యం దెబ్బతీయవద్దు**

**మహిళా ఐఏఎస్‌పై తప్పుడు కథనాలు హేయం**

**పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, జనవరి 10:** వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చించడం బాధాకరమని, వాస్తవానికి దూరంగా కథనాలు అల్లడం సరికాదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియా సంస్థలో తప్పుడు కథనాలు ప్రసారం కావడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఎంతో కష్టపడితే తప్ప ఉన్నత స్థానాలకు చేరుకోలేరని, అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించి వారి ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ తీరుపై కూడా మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా అని ప్రశ్నించారు. రాముడి పేరును వాడుకునే హక్కు ఆ పార్టీకి ఎక్కడిదని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం, ఓట్ల కోసం దేవుడి పేరు వాడుకోవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తామని సవాల్ విసిరారు. కేసీఆర్ కేవలం ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్ రావు ఆందోళన చెందుతున్నారని, కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని, కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాల పేర్లు మార్చడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని, అసలు ఆయా జిల్లాలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు.



# దగ్గుమందుపై నిషేధం

**ఆల్మంట్ కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశం**

**హైదరాబాద్,జనవరి 10:** ప్రజలకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆల్మంట్-కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపేయాలని ఆదేశించింది. పిల్లలకు అలర్జీ, జ్వరం, ఆస్తమా వంటి సమస్యలకు ఆల్మంట్ - కిడ్ సిరప్‌ను వినియోగిస్తుంటారు. అయితే ఈ సిరప్‌లో విషపూరితమైన ఇథలీన్ గ్లైకాల్ కలుషితమై ఉన్నట్లు గుర్తించారు. కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ డ్రగ్ కంట్రోల్ ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది.





సంపాదకీయం

# పాశర్లపూడి నుంచి నేటిదాకా..!

గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఒఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్‌లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఒఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కడా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళ్లలో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది.

తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మా÷-తరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఒఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10-15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడుతున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఒఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి-5ను ఒఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఒఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

# ఇరాన్‌లో ముదురుతున్న అల్లర్లు

- కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిక
- ఆందోళనకారులను దేశ శత్రువులుగా పరిగణిస్తామని ప్రకటన
- ఇప్పటికే 72 మంది మృతి.. 2300 మంది అరెస్ట్
- దేశవ్యాప్తంగా ఇంటర్నెట్, ఫోన్ సేవలు నిలిపివేత
- నిరసనకారులకు అండగా ఉంటామన్న అమెరికా



**టెహ్రాన్, జనవరి 10:** ఇరాన్‌లో దాదాపు రెండు వారాలుగా కొనసాగుతున్న నిరసనలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. వీటిపై ఉక్కుపాదం మోపుతున్న అక్కడి ప్రభుత్వం ఆందోళనలు విరమించకపోతే తీవ్ర చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించింది. ఆందోళనల్లో పాల్గొనేవారిని దేశ శత్రువులుగా పరిగణిస్తామని, వారికి మరణశిక్ష అభియోగాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించినట్లు అక్కడి అధికారిక మీడియా వెల్లడించింది. దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇంటర్నెట్, టెలిఫోన్ సేవలను ఇరాన్ ప్రభుత్వం ఇటీవల నిలిపివేసింది. దీంతో అక్కడ ఏం జరుగుతుందనే విషయం బాహ్య ప్రపంచానికి తెలియడం కష్టంగా మారింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనల్లో ఇప్పటికే 72 మంది ప్రాణాలు కోల్పోగా, 2300 మందిని భద్రతా సిబ్బంది కస్టడీలోకి తీసుకున్నట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల సంఘాలు పేర్కొన్నాయి. అయితే వాస్తవంగా మృతుల సంఖ్య 200లకు పైగా ఉండవచ్చని పలు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇరాన్ పౌరులకు అండగా ఉంటామని చెబుతున్న అమెరికా నిరసనకారులపై హింసకు పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని ఆ దేశ సుప్రీం లీడర్‌ను హెచ్చరించింది. అధ్యక్షుడు ట్రంప్‌తో ఆటలాడొద్దని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి ఘాటుగా స్పందించారు. మరోవైపు ఇరాన్ సుప్రీం లీడర్ మాత్రం ఆందోళనకారులపై అణచివేత కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశద్రోహానికి పాల్పడేవారు, అభద్రతను సృష్టించేవారు, విదేశీ ఆధిపత్యాన్ని కోరుకునేవారిపై కఠినమైన అభియోగాలు నమోదు చేస్తామని ఇరాన్ అటార్నీ జనరల్ వెల్లడించారు. వారికి కఠిన శిక్ష తప్పదని, ఈ విషయంలో ఎటువంటి దయ చూపించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

## బంగ్లాలో ఆగని దాడులు

### దుండగుల దాడిలో మరో హిందువు హత్య



**ఢాకా,జనవరి10:** కొంత కాలంగా బంగ్లాదేశ్ లో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్లో భాగంగా మరో హిందువు కన్నుమూశాడు. సునమ్‌గంజ్ జిల్లాలో ఓ అల్లరి మూక చేతుల్లో జై మహాపాత్రో అనే హిందువు ప్రాణాలు కోల్పోయాడు. ఈ హత్యోదంతం తీవ్ర కలకలం రేపుతోంది. మీడియా కథనాల ప్రకారం.. సునమ్‌గంజ్ జిల్లాలో జరిగిన భంగాడోహోర్ గ్రామంలో ఆర్థిక లావాదేవీల అంశాన్ని ఆధారంగా చేసుకొని గురువారం 19 ఏళ్ల జై మహాపాత్రపై అమీరుల్ ఇస్లాం అనే వ్యక్తితోపాటు మరికొంత మంది దాడి చేశారు. ఈ దాడిలో మహాపాత్రో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. హత్య వార్త తెలియగానే స్థానిక హిందూ సమాజం, మానవ హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. ఢాకాలోని పలు ప్రాంతాల్లో శనివారం నిరసన ప్రదర్శనలు జరిగాయి. 'జై మహాపాత్రోకు న్యాయం' కావాలంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్య అనంతరం దేశంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. 35 రోజుల్లో 11 మంది హిందువుల చనిపోయినట్లు సమాచారం.

## ఇరాన్ సంక్షోభంతో ఎగుమతులపై ప్రభావం

### భారత్ నుంచి నిలిచిపోయిన బాస్మతి రవాణా

**న్యూఢిల్లీ,జనవరి 10:** ఇరాన్ లో నెలకొన్న సంక్షోభం భారత బియ్యం ఎగుమతులపై పడింది. ప్రస్తుతం ఇరాన్ అంతర్యుద్ధంతో ఉడుకుతున్న సంగతి తెలిసిందే. ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక పరిస్తితి మందగించింది. మరోవైపు అమెరికా హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ కరెన్సీ విలువ దారుణంగా పడిపోయింది. దీంతో విదేశీ ఆహారోత్పత్తుల దిగుమతులపై ఇస్తున్న సబ్సిడీని ఇరాన్ ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో ఇండియా నుంచి ఇరాన్ కు ప్రీమియం బాస్మతి బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి. ఇరాన్ కు ఎగుమతి చేయాల్సిన బాస్మతి బియ్యం భారత గోడౌన్లలోనే నిలిచిపోయింది. దాదాపు రూ.2,000 కోట్ల విలువైన బియ్యం ఎగుమతులు నిలిచిపోయినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయంలో ఇరాన్ నుంచి స్పష్టమైన హామీ ఇస్తేనే బియ్యం ఎగుమతులు సాధ్యమవుతాయి. ఇండియాలో పండే ప్రీమియం బాస్మతి బియ్యం ఎక్కువగా ఇరాన్ కు ఎగుమతి అవుతుంది. పంజాబ్, హరియాణా రాష్ట్రాలు అత్యధికంగా బాస్మతి బియ్యం పండిస్తున్నాయి. ఇటీవలి కాలంలో డాలర్ తో పోలిస్తే ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ అత్యల్ప స్థాయికి పడిపోయింది. దీంతో అక్కడి ప్రభుత్వం ఆహార పదార్థాల దిగుమతులకు ఇస్తున్న సబ్సిడీని ఎత్తివేసింది. ఇదే సమయంలో ఇండియా.. ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించింది. అయితే, ఇరాన్ మాత్రం ఇండియా నుంచి మెడిసిన్స్, టీ పౌడర్, బాస్మతి రైస్ వంటివి దిగుమతి చేసుకుంటూనే ఉంది. ఇండియా నుంచి అత్యధికంగా బాస్మతి రైస్ దిగుమతి చేసుకునే దేశం ఇండియానే. ప్రతి ఏటా 12 లక్షల టన్నులు.. అంటే.. రూ.12,000 కోట్ల విలువైన బియ్యాన్ని ఇరాన్ దిగుమతి చేసుకుంటుంది. కానీ, తాజా పరిస్తితుల నేపథ్యంలో కొద్ది రోజులుగా ఇండియా నుంచి ఎగుమతులు ఆగిపోయాయి.



# ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

- చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి
- మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి
- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్

**న్యూఢిల్లీ,జనవరి 10:** మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దబోల్ సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మన సరిహద్దుల వద్దే కాకుండా.. దేశంపై గతంలో జరిగిన అణచివేతకు ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమ-రయోధుల ధీరత్వాన్ని పుణికి పుచ్చుకోవాలన్నారు. చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలు, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ మన పూర్వీకులు మాత్రం ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని అజిత్ డోభాల్ పేర్కొన్నారు. వారి నుంచి పాఠాలు నేర్చుకొని మనం కూడా ఇతరులను ఇబ్బందిపెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో నడవాలంటే సరైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు. నాయకత్వం గొప్పదనాన్ని తెలుపుతూ.. 'ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను.. కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతాను' అని ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ,



ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసు-రుతోందన్నారు. అయితే ఇందుకు తగిన్న ÷ర్ ఇవాల్టి యు-వతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన సమున్నత భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

# రాజధానిపై ఇంకా వైసీపీ విషం



**అమరావతి :** నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు. ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం. దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్-1గా నిలుస్తాం. దేశంలో ప్రతి రాష్ట్రం మనల్ని చూసి నేర్చుకునేలా ముందుకు సాగుతాం. నీటి విషయంలో గొడవలకు పోతే నష్టపోయేది తెలుగు ప్రజలే. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనుకోవడం తప్పా?. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్న విషయం ఆయనకి అర్థం కావడం లేదు. రాయలసీమకు నీరు అందించామన డానికి పట్టిసీమే ప్రత్యక్ష ఉదాహరణ. పట్టిసీమ ద్వారా రాయలసీమపై మాకున్న చిత్తశుద్ధిని చాటుకున్నాం. అందుకే ప్రజలు మా పాలన కోరుకున్నారు. పట్టిసీమ వల్లే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి పూర్తి చేయకుండా 2020లోనే నిలిపివేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు క్లయిమ్ చేసుకున్నారంటే ఆ ప్రభుత్వంలో దోపిడి ఏ విధంగా జరిగిందన్న విషయం ప్రజలు గమనించారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చే సత్తా మాకుంది. తెలంగాణతో మాకు ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటాం. రాజకీయాల కోసం సెంటిమెంట్లు రెచ్చగొట్టం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## ప్రపంచం మెచ్చేలా అమరావతి నిర్మాణం

**దీనిని ఎవరూ ఆపలేరు: చంద్రబాబు ధీమా**

**విజయవాడ :** అమరావతి రాజధాని అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ధీమా వ్యక్తం చేశారు. 'ప్రపంచం మెచ్చే అమరావతిని మళ్లీ నిర్మాణం చేస్తాం.. ఎవరూ ఆపలేరు' అని స్పష్టం చేశారు. అమరావతిని 'ప్రజా రాజధాని'గా పేర్కొంటూ, నదీ పరివాహక ప్రాంతంలోనే నగరాలు అభివృద్ధి చెందుతాయని.. విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, చెన్నై, ఢిల్లీ, లండన్ వంటి నగరాలు నదుల ఒడ్డునే ఉన్నాయని చంద్రబాబు చెప్పారు. కొంతమందికి ఇది అర్థం కాదన్న సీఎం చంద్రబాబు.. అసూయలకు, విమర్శలకు హద్దులు ఉండవని వైసీపీ అధ్యక్షుడు జగన్ మీద పరోక్ష విమర్శలు చేశారు. 'మొన్న ఆపారు.. ఏమయ్యారో మీరే చూశారు' అంటూ గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతిని ఆపిన ప్రయత్నాలను ఒక కుట్రగా చంద్రబాబు పేర్కొన్నారు. చరిత్ర తెలియని వారు రాజకీయాల్లో ఉండటం దురదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతిని దేవతల రాజధాని నుంచి ప్రజా రాజధానిగా మార్చామని, శంకుస్థాపన నాటి నుంచి ఆలయాలు, మసీదులు, చర్చిల నుంచి పవిత్ర మట్టి, జలాలు తెచ్చి పునీతం చేశామని గుర్తుచేశారు. మరో రెండేళ్లలో అమరావతికి రూపు రావడం, విజయవాడ- గుంటూరు-మంగళగిరి-అమరావతి కలిపి దేశంలోనే గ్లోబల్ సిటీగా మార్చడం లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ కోసం పని చేస్తుంటే, తన సంకల్పం స్వర్ణాంధ్రప్రదేశ్- 2047 నాటికి ప్రపంచంలో మొదటి స్థానంలో ఏపీ ఉంటుందని ఆయన ధీమా చాటారు. 'ఇది అన్‌స్టాపబుల్.. ఎవరూ అడ్డుకోలేరు' అని చంద్రబాబు ఉద్ఘాటించారు. విజయవాడలో జరుగుతున్న సిద్ధార్థ అకాడమీ విద్యాసంస్థల స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు .. అమరావతి, రాష్ట్రాభివృద్ధి గురించి విద్యార్థులకు వివరించారు.

## తిరుమల దర్శనాలను కమర్షియల్ చేసిన ఘనత జగన్‌దే

**దేవుడంటే భయం భక్తి లేని వారంతా ఛైర్మన్లు అయ్యారు**

**జగన్ పాలనపై మండిపడ్డ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**అమరావతి :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని వైసీపీ పాలనలో భక్తి కేంద్రం నుంచి వ్యాపార కేంద్రంగా మార్చిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని మంత్రి వాసంశెట్టి సుభాశ్ విమర్శలు గుప్పించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. దేవుడంటే భయం-భక్తి లేని వ్యక్తులను టీటీడీ ఛైర్మన్, సభ్యులుగా నియమించి దర్శనాలను కమర్షియల్‌గా మార్చిన దుస్థితి జగన్ హయాంలోనే జరిగిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వీఐపీ దర్శనాలను గణనీయంగా తగ్గించి సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజున లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎక్కడా అపశృతి జరగకుండా ప్రశాంతంగా ఉత్తర ద్వార దర్శనం నిర్వహించడం కూటమి ప్రభుత్వ పరిపాలనకు నిదర్శమని మంత్రి వాసంశెట్టి వెల్లడించారు. కల్తీ నెయ్యి వ్యవహారానికి సంబంధించి సిట్ విచారణలో బంగారం, నగదు సీజ్ కావడం వైసీపీ పాలనలో జరిగిన అవినీతికి సాక్ష్యమని అన్నారు. తిరుమలలో ఖాళీ బాటిళ్లు పెట్టించి, సాక్షి విలేకరుల ద్వారా అల్లకల్లోలం సృష్టించేందుకు వైసీపీ కుట్ర పన్నిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్రాక్షారామం, కపిలేశ్వర ఆలయ ఘటనల్లోనూ శాస్త్రయుక్తంగా జరిగిన పునఃప్రతిష్టలను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం వైసీపీ చేసిందని మంత్రి మండిపడ్డారు. తలనీలాల స్కామ్, పరాకామణి దోపిడి వంటి కోట్ల రూపాయల అవినీతి పనులు జగన్ రెడ్డి హయాంలోనే జరిగాయని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాల్లో ఫీడ్ బ్యాక్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, జియో ట్యాగింగ్ వంటి చర్యలతో భక్తుల భద్రత, ఆలయ పవిత్రతను కాపాడుతున్నామని మంత్రి వాసంశెట్టి సుభాశ్ పేర్కొన్నారు.

## అమరావతిపై సజ్జల వ్యాఖ్యలు దుర్మార్గం

**రాజధాని లేకుండా చేసి.. ఇప్పుడు మాట్లాడుతారా : మంత్రి నారాయణ**

**అమరావతి :** అమరావతిపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారాయణ కౌంటర్ ఇచ్చారు. శనివారం నాడు ఉండవల్లిలోని సీఎం క్యాంప్ ఆఫీసు వద్ద మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ దృష్టిలో రాష్ట్ర రాజధాని ఎక్కడో చెప్పాలన్నారు. అమరావతి రాజధాని అని తమకు పూర్తి క్లారిటీ ఉందని.. వైసీపీ కూడా రాజధానిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రివర్ బెడ్‌కు రివర్ బేసిన్‌కు తేడా తెలియకుండా మాట్లాడారని వ్యాఖ్యలు చేశారు. చాలా నగరాలు రివర్ బేసిన్‌లోనే మహా నగరాలుగా అభివృద్ధి చెందాయని మంత్రి తెలిపారు.ల్గ÷తులతో మాట్లాడటానికి ఇష్టపడని నాయకులు ఇప్పుడు లేనిపోని ప్రేమ చూపిస్తారని మంత్రి నారాయణ మండిపడ్డారు. గత ప్రభుత్వ నిర్వాకంతోనే అమరావతి పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని విమర్శలు గుప్పించారు. అమరావతి నిర్మాణ పనులకు పారదర్శకంగా టెండర్లు పిలిచామని స్పష్టం చేశారు. రాజధానిపై బురద జల్లే ఉద్దేశంతో అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ సెక్రటేరియట్‌లో కేవలం మంత్రులు, వారి శాఖలు, అధికారులు మాత్రమే ఉండేలా నిర్మించారన్నారు. కానీ అమరావతిలో నిర్మించే సెక్రటేరియట్‌లో మంత్రులు, సిబ్బంది, హెచ్‌వోడీలు, ఇతర కార్పొరేషన్లు అన్నీ ఒకేచోట ఉండేలా నిర్మిస్తున్నామని వివరించారు. ప్రజలకు పాలన దగ్గరగా ఉండే విధంగా అన్ని నిర్మాణాలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాజధానిపై మాట్లాడే ముందు జగన్ స్టడీ చేసి మాట్లాడాలని మంత్రి నారాయణ హితవుపలికారు.

## పోలవరం -నల్లమల సాగర్ ప్రాజెక్టుకు ఆర్థికసాయం

**న్యూఢిల్లీ :** రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బడ్జెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు



అందజేశారు. విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం చేయండని కోరారు. పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ.40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ.58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి, పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు. దీనిలో భాగంగా.. రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హార్టి కల్చర్ కేంద్రంగా మారుతుందన్నారు. గతేడాది కేంద్రం అందించిన రూ.15 వేల కోట్లతో అమరావతి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. కేంద్ర నిధులకు తోడు.. హడ్కో, నాఫెడ్ ఎజెన్సీల నుంచి లభించే నిధులు రెండో దశలో కూడా అందేందుకు తొడ్పాటు అందించాలి.

## వైద్యులు బిజీగా ఉన్నా... పేదలను విస్మరించరాదు



కాకినాడ : వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక్క రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి నిరుపేదలకు సేవ అందించాలని వైద్య విద్యార్థులనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మానవత్వంతో కూడిన దైవ కార్యమని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ శనివారం కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్వ విద్యార్థులు రూ.10.11కోట్లతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాలా ప్రైవేటు పరం కాదని, యువతలో విశాల దృక్పథం రావాలని ఆకాంక్షించారు డిప్యూటీ సీఎం పవన్. విద్యావంతులు కులమతాలకు అతీతంగా సమాజం గురించి ఆలోచించాలని, ఇరుకు మనస్తత్వాలు అభివృద్ధికి ఆకటంగా మారుతాయని పవన్ కల్యాణ్ అన్నారు. అరకు ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తున్నామని వెల్లడించారు.ఇదే సందర్భంగా రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

## అదుపులోకి వచ్చిన బ్లో ఔట్



**కోనసీమ :** డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు ఈరోజు (జనవరి 10) ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది. బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఓఎన్జీసీ నిపుణులు సంబరాలు చేసుకున్నారు. బ్లోఔట్ ప్రాంతంలో స్వీట్స్ తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై ఓఎన్జీసీ కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం, ఢిల్లీ, ముంబై నుంచి వచ్చిన నిపుణులు, స్థానిక అగ్నిమాపక దళాలు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు శనివారం ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది.

## బ్లో ఔట్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి అచ్చన్న

**మంటలు అదుపులోకి రావడంతో అధికారుకలు అభినందన**

**కోనసీమ :** డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి రావటంపై మంత్రి అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఓఎన్జీసీ వేల్‌కు బీఓపీ ఫిక్స్ చేసిన ఓఎన్జీసీ అధికారులను మంత్రి అభినందించారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని ఆయన తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. మలికిపురం మండలం ఇరుసుమండ సమీపంలో ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు అధికారులు. కాగా, ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. మరోవైపు మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారు.

# నగరంలో సంక్రాంతి ట్రాఫిక్ జామ్.

**హైదరాబాద్ జనవరి10( సమయం న్యూస్). :** సంక్రాంతి సెలవులు ప్రారంభమయ్యాయి. సొంత ఊర్లలో పండుగ చేసుకోవడానికి నగరవాసులు ప్రయాణమయ్యారు. ఆంధ్రాలో అతిపెద్ద పండుగ కావడంతో అటువైపు వెళ్ళే రహదారులన్నీ వాహనాలతో కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా విజయవాడ రహదారి వాహనాల రద్దీమాయంగా మారిపోయింది.. టోల్ ప్లాజా వద్ద నగరంలోని ప్రధాన రోడ్లలో కనిపించే ట్రాఫిక్ జామ్ దృశ్యాన్ని కళ్లకు కడుతోంది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవుతున్నట్లు ప్రయాణంలో ఉన్న వాహనదారులు చెబుతున్నారు. ప్రధానమైన పంతంగి టోల్ గేట్ దాటినప్పటికీ వేగంగా వెళ్ళలేనంత వాహనాల రద్దీ ఉందని చెబుతున్నారు. ఈరోజు నుండి మంగళ వారం వరకు వాహనాల రద్దీ ఇలాగే ఉంటుంది కాబట్టి అర్జెంట్ పనులమీద విజయవాడ లేదా.. ఈ రోడ్డు మార్గంలో వెళ్లాలనుకునే వారు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు..

## ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనదారులకు ఆదిలాబాద్ పట్టణంలో వినూత్న రీతిలో అభినందనలు



**అదిలాబాద్ జనవరి10( సమయం న్యూస్).** జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా స్థానిక కలెక్టర్ చౌక్ వద్ద రవాణా, ట్రాఫిక్ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులు, సీట్ బెల్ట్ పెట్టుకున్న కార్ల డ్రైవర్లను గుర్తించి, పాఠశాల విద్యార్థుల చేతుల మీదుగా వారికి పూలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, వాహనదారులు తమ ప్రాణ రక్షణ కోసమే నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీటు బెల్టు ధరించే అలవాటును నిరంతరం కొనసాగించాలని కోరారు. చిన్నారుల చేతుల మీదుగా పూలు అందుకోవడం పట్ల వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల్లో మార్పు కోసం రవాణా, పోలీస్ శాఖలు చేపట్టిన ఈ ప్రయత్నాన్ని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో ఏఎంవీఐలు హరేంద్ర కుమార్, టి. రంజిత్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, మహేంద్ర పాల్గొన్నారు.

## ఈనెల 12న ప్రజావాణి రద్దు

**సంగారెడ్డి, జనవరి 10 ( సమయం న్యూస్,) :** ఈ నెల 12వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక పనులు మరియు ఇతర ముఖ్యమైన అధికారిక కార్యకలాపాలలో జిల్లా స్థాయి అధికారులు నిమగ్నమై ఉన్న నేపథ్యంలో, ఈ నెల 12న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేసినట్లు ఆమె వెల్లడించారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## జనవరి 17 నుండి 19 వ తేదీ వరకు తిరుమలలో శ్రీ పురందరదాసుల ఆరాధనా మహోత్సవాలు

**తిరుపతి జనవరి10( సమయం న్యూస్). :** కర్ణాటక సంగీత పితామహులు శ్రీ పురందరదాసుల ఆరాధనా మహోత్సవాలు టీటీడీ దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో జనవరి 17 నుంచి 19వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండఅబపంలో ఘనంగా జరుగనున్నాయి. మొదటిరోజైన జనవరి 17న ఉదయం సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజన, నగరసంకీర్తన కార్యక్రమాలు, పురందర సాహిత్య గోష్టి, వివిధ పీఠాధిపతుల మంగళాశాసనాలు, సంకీర్తనమాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 9.30 గంటలఅబలకు ప్రఅబముఖ పీఠాధిపతులు మంగళా శాసనములు అందిస్తారు. రెండవ రోజైన జనవరి 18న ఉదయం 6 గంటలకు అలిపిరి చెంత పురందరదాసుల విగ్రహానికి పుష్పమాల సమర్పిస్తారు. సాయంత్రం 6 గంటలకు శ్రీవారి ఆలయం నుండి నారాయణగిరి ఉద్యానవనం వరకు శ్రీవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు, ఊంజల్‌సేవ, దాససంకీర్తన కార్యక్రమాలు ఉంటాయి. చివరిరోజు జనవరి 19న ఉదయం సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజన, నగర సంకీర్తన, ఉపన్యాసములు, సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనవరి 12న శ్రీ వేంకటేశ నవరత్నమాల సంకీర్తనా కార్యక్రమంశ్రీ పురందరదాసుల ఆరాధన మహోత్సవాల్లో భాగంగా జనవరి 12న తేదీ సాయంత్రం 6 గంటలకు తిరుమలలోని పాపవినాశనం రోడ్డు లో గల కళ్యాణమస్తు వేదికపై శ్రీ వేంకటేశ నవరత్న సంకీర్తనా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పురందరదాసుల వారు శ్రీవేంకటేశ్వర స్వామివారిని స్తుతిస్తూ చేసిన సంకీర్తనలలోని నవరత్నాలలాంటి 9 సంకీర్తనలను 300 మంది సుప్రసిద్ధ కళాకారులు గోష్టిగానం చేయనున్నారు.

## మహిళా ఐఏఎస్ ఆఫీసర్లపై మీడియా ప్రసారాలు ఆక్షేపణీయం

● టీవీ ఛానెల్ తీరును తీవ్రంగా ఖండించిన తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం

**హైదరాబాద్ జనవరి10( సమయం న్యూస్). :** తెలంగాణ రాష్ట్ర ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న మహిళా ఐఏఎస్ ఆఫీసర్లపై తప్పుడు ప్రసారాలు చేసిన ఒక ప్రముఖ టీవీ ఛానెల్ ప్రసార తీరుతెన్నులను తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలు పూర్తిగా అసత్యమని, బాధ్యతలేని, అనైతికమైనవని సంఘం పేర్కొంది. ఈ మేరకు శనివారం ఆ సంఘం కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రియాంక వర్గీస్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రసారంలో వాస్తవం లేదని, పరువు నష్టం కలిగించే విషయాలు ఉన్నాయని సంఘం వెల్లడించింది. ప్రజల కోసం సేవ చేస్తున్న మహిళా అధికారుల గౌరవం, గోప్యత, వృత్తిపరమైన ప్రతిష్ఠను పూర్తిగా అవమానించినట్లుగా ఈ ప్రసారం ఉందని అభిప్రాయపడింది. అధికారుల పోస్టింగ్‌లు, వ్యక్తిగత విషయాలపై చేసిన అన్ని ఆరోపణలను సంఘం పూర్తిగా తిరస్కరించింది. ఇటువంటి బాధ్యతలేని ప్రసారాలు నిజాయితీగా పనిచేస్తున్న అధికారుల ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని... సంస్థలపై ప్రజల నమ్మకాన్ని తగ్గిస్తాయని పేర్కొంది. సంబంధిత ఛానళ్ళు వెంటనే బహిరంగంగా, షరతులేని క్షమాపణ చెప్పాలని సంఘం డిమాండ్ చేసింది. అభ్యంతరకరమైన ఈ కంటెంట్‌ను అన్ని మీడియా, డిజిటల్ వేదికల నుంచి తక్షణమే తొలగించాలని కోరింది. మహిళా అధికారులను లక్ష్యంగా చేసుకుని వారి గౌరవంపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది.

# ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వం

● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, జనవరి 10:( సమయం న్యూస్ ):** పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి బారుగూడెంలో 24 లక్షల 27 వేల రూపాయలతో, గొల్ల గూడెంలో 37 లక్షల 20 వేల రూపాయలతో, నాయుడు పేటలో 44 లక్షల 50 వేల రూపాయలతో, సడిమితండలో 77 లక్షల 10 వేల రూపాయలతో, జలగం నగర్ లో 29 లక్షల 30 వేల రూపాయలతో, ఆటోనగర్ లో 17 లక్షల 20 వేల రూపాయ లతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. నాయుడు పేటలో 26 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద 7 లక్షల 40 వేల రూపాయలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, 24 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ఏదులాపురం మున్సిపాలిటీ 19వ వార్డు గొల్లగూడెంలో 42 కోట్ల 26 లక్షల రూపాయలతో 14 అభివృద్ధి పనులు, పెద్దతండ గ్రామపంచాయతీలో అభివృద్ధికి సుమారు 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. గత పాలకుల హయాంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాబోయే సంవత్సరం కాలంలో ఏదులాపురం మున్సిపాలిటీ ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామన్నారు. 20 ఏళ్లుగా ఆటోనగర్ ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారం రోజుల వ్యవధిలో మరో 2 రోడ్లు ఆటోనగర్ కు మంజూరు చేస్తామని, ప్రతి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని , ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే మూడు విడతలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటు లో ఉన్నా కూడా పారదర్శకంగా పంపిణీ చేస్తామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అబ్జశ్రీ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్ అండ్ బి ఎస్ ఈ యాకోబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!



**నారాయణపేట,జనవరి,10(సమయం న్యూస్)** సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు ఊళ్లకు వెళ్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ... సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో, వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.

సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..

1)దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2) మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు చెప్పడం మంచిది. 3) నారాయణపేట జిల్లాలో పోలీసులు ఇప్పటికే సీసీటీవీలను ఇన్ స్టాల్ చేశామని తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించామన్నారు. ప్రజలు తమ కాలనీలు, ఇళు పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. 4)విలువైన వస్తువులను సూట్‌కేస్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.

5)ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. 6)బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. 7) ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. 8)గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. 9) పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. 10)టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.

11)మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్ ఌ పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించండి.

12) విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. 13) ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. 14) ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. 15) బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.

16) ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. 17) మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చు కొని డివిఆర్ (ఐఎ=) కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో పెట్టుకోండి.

18) హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇందికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హెూమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. 19)ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. 20) సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. 21) ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. 22)సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. 23) ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం. 24)అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. 25) ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. 26)నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. 27) కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్‌ను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. 28) రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసు కోవడం మంచిదని అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి. 29) ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది. 30) సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు. 31 కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డి100 డయల్ లేదా నారాయణపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 24తొ7, 8712670399 కు సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నేడు ముష్టికుంటలోజరిగే ధార్మిక సభను జయప్రదం చేయండి

● తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులుమౌలానా షేక్ ముజాహిద్



**ఖమ్మం, జనవరి10 : ( సమయం న్యూస్ ) :** ఈనెల 11న బోనకల్లు మండలం ముష్టికుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవ సందర్భంగా జరిగే ధార్మిక సభను మధిర నియోజకవర్గ ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్‌పాకోకోరారు. ధార్మిక సభ ఆహ్వాన సంఘ సమావేశంమధిర జామియా మసీదులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముష్టి కుంట వేదికగా జరిగే మతపర సభలో పాల్గొనే ఆధ్యాత్మిక గురువులు పాల్గొని ప్రసంగిస్తారని, ఈ సభలో ఖురాన్, ప్రవక్త ముహమ్మద్ బోధనలను ఎలా అనుసరించాలి, శాంతి, సౌభ్రాతృత్వం, నీతివంతమైన జీవితం గడిపేలా ప్రసంగం ఉంటుందని, మనిషి నూతన జీవితానికి ఈ సభ ఒక వేదిక కాబోతుందన్నారు. ధార్మిక సభకు మహారాష్ట్రకు చెందిన గురువులుహజరత్ మౌలానా రిజ్వానుద్దీన్ సాహెబ్, ఆంధ్రప్రదేశ్ చెందిన మరో గురువులు హజరత్ మౌలానా అబ్దుల్ ముస్తాన్ సాహెబ్ నద్వి పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభలో వేలాదిగా పాల్గొనిజయప్రదం చేయగలరని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ కరీం, మధిర మండల కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ గాలిబ్ సాహెబ్, బోనకల్ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా, మధిర టౌన్ కమిటీ అధ్యక్షులు జనాబ్ సయ్యద్ రషీద్, గౌరవ సలహాదారు జనాబ్ వాలే బాజీ, పెద్దలు జనాబ్ షేక్ మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ షట్లర్లకు 'చికాగో బుల్స్ రహస్యం' వెల్లడి

- ఫైనల్స్‌లో దాజీ స్ఫూర్తిదాయక ప్రసంగం
- ధ్యానంతోనే క్రీడల్లో పరిపూర్ణత సాధ్యం



**హైదరాబాద్, క్రీడాప్రాతినిధి, జనవరి 10:** హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన యోనెక్స్--సన్‌రైజ్ ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్--2026 (అండర్--19) శనివారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ కమలేష్ పటేల్ (దాజీ) ముఖ్య అతిథిగా హాజరై యువ క్రీడాకారులకు క్రీడలు--ఆధ్యాత్మికత సమన్వయంపై స్ఫూర్తిదాయక సందేశం అందించారు. ఫైనల్స్‌కు చేరుకున్న క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన దాజీ, విజయం--ఓటమి రెండింటినీ సమానంగా స్వీకరించే దృక్పథమే నిజమైన క్రీడాస్ఫూర్తి అని పేర్కొన్నారు. "జీవితాన్ని ఒక ఆటగా చూడాలి. మీరు ఇంత దూరం వచ్చారంటేనే మీరు గొప్ప ఆటగాళ్లు" అని ఆయన అన్నారు. క్రీడా చరిత్రలోని ఓ విశేష సంఘటనను ఉదహరిస్తూ ఎన్ బి ఏ దిగ్గజం మైకేల్ జోర్డన్, అతని కోచ్ ఫిల్ జాక్సన్ కథను దాజీ వివరించారు. వరుస ఓటములతో ఇబ్బంది పడిన చికాగో బుల్స్ జట్టు, కోచ్ ఫిల్ జాక్సన్ ప్రవేశపెట్టిన గ్రూప్ మెడిటేషన్ ద్వారా అద్భుత సమన్వయం సాధించి అజేయ చాంపియన్‌గా మారిందని తెలిపారు. ప్రతి మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లందరినీ వృత్తంగా కూర్చోబెట్టి ధ్యానం చేయించడం వల్ల జట్టులో అనుసంధానం పెరిగి దాగి ఉన్న శక్తి వెలుగులోకి వచ్చిందన్నారు. అనంతరం ఫిల్ జాక్సన్ లాస్ ఏంజెల్స్ లేకర్స్ జట్టును కూడా చాంపియన్‌గా తీర్చిదిద్దడం ధ్యాన శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. ధ్యానం మన శరీర--మనస్సు వ్యవస్థపై లోతైన ప్రభావం చూపుతుందని, ఆటగాళ్ల మధ్య సమన్వయం పెరిగి ప్రత్యర్థి కదలికలను ముందే ఊహించే శక్తి లభిస్తుందని దాజీ వివరించారు. భగవద్గీతలోని 'యోగః కర్మసు కౌశలం' శ్లోకాన్ని ఉదహరిస్తూ, యోగం ద్వారా విద్య, క్రీడలు, జీవితంలోని ప్రతి కార్యంలో నైపుణ్యం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి మ్యాచ్‌కు ముందు కనీసం కొన్ని నిమిషాలు ధ్యానం చేయాలని, అదే 'పర్ఫెక్షన్ ఇన్ యాక్షన్'కు మార్గమని సూచించారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (దీూ×) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ 8 రోజుల టోర్నీలో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 1,100కు పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. కన్హా శాంతి వనంలో జరిగిన ఈ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఈ టోర్నీలో బాయ్స్ అండర్--19 సింగిల్స్‌లో దేవ్ రూపారేలియా, బాయిస్ డబుల్స్ లో చరణ్ రామ్ తిప్పన, హరికృష్ణ వీరమ్ రెడ్డి, గర్ల్స్ అండర్--19 సింగిల్స్‌లో తన్వి పత్రి చాంపియన్‌లుగా నిలిచారు.

# NH-65పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

- డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం



**సంగారెడ్డి, జనవరి 10( సమయం న్యూస్). :** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారంజాతీయ రహదారి--65పై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసం విస్తృత స్థాయిలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా వివరించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు ఫ్లయర్లు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు, ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో-రిఫ్లెక్టివ్ టేప్‌ను అమర్చారు. ఇది రోడ్డు ప్రమాదాలను నివారించడంలో కీలకంగా ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మోటార్ వాహన తనిఖీ అధికారి నరేందర్ పాల్గొని, రోడ్డు భద్రతకు సంబంధించిన విలువైన సూచనలు అందించారు. డీటీపీఎల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షితంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలుస్తుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని డీటీపీఎల్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీటీపీఎల్ మేనేజర్లు విజయేందర్ రెడ్డి, నాగరాజు, సిద్ధూతో పాటు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో బీసీలకు న్యాయం జరిగేది ఇంకా ఎప్పుడు

- వికారాబాద్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల చైర్మన్ పదవులు బీసీలకే కేటాయించాలి
- ముకుంద నాగేశ్వర్ టీజేపీసీ వికారాబాద్ జిల్లా చైర్మన్



**పరిగి మున్సిపల్, జనవరి, 10(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం ఎప్పుడు జరుగుతుందన్న ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేదని టీజేపీసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు కేవలం 18 శాతం రిజర్వేషన్‌తోనే సర్పంచ్ ఎన్నికలు ముగిశాయని, కనీసం మున్సిపల్ ఎన్నికల్లో అయినా 42 శాతం మేర న్యాయం చేయాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందని శనివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపాలిటీల చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఉన్న పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. ఆ డిక్లరేషన్ కాశీలో కలిసిపోయినట్లే ఉందని వ్యాఖ్యానించారు. చట్టాలు చేయాల్సిన ప్రభుత్వాలు పాత కోర్టు కేసులు, ఇతర కారణాలు చూపిస్తూ బీసీలకు న్యాయం చేయకుండా కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. ఈ విధంగా ఇంకెన్నేళ్లు బీసీలకు అన్యాయం చేస్తారని ప్రశ్నించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు కనీసం ఓసీ (రెడ్డి, వెలమ, కమ్మ, బ్రాహ్మణ) ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలలోనైనా బీసీలకు మున్సిపల్ చైర్మన్ పదవులు కేటాయించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. వికారాబాద్ జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ఒకటి ఎస్సీ రిజర్వుడు కాగా మిగిలిన మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, చేవెళ్ల ఎంపీ, జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అందరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారేనని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ఆ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీల చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించి బీసీ నాయకత్వాన్ని పెంపొందించాలని సూచించారు. బీసీలు కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా, పార్టీ జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే మిగిలిపోకూడదని, ఓటు చైతన్యం ద్వారా బీసీ అలాగే రిజర్వేషన్ లేని స్థానాల్లో పోటీ చేసి గెలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రణాళికా బద్ధంగా డ్రైన్ లను శుభ్రం చేయాలి

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- పోతన నగర్ లో శానిటేషన్ తనిఖీల నిర్వహణ.



**వరంగల్ జనవరి 10( సమయం న్యూస్).:** ప్రణాళికా బద్ధంగా డ్రైన్ లను శుభ్రం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు.

శనివారం బల్దియా పరిధి 11 వ డివిజన్ పోతన నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న సానిటేషన్ గ్యాంగ్ వర్క్ ను మేయర్ క్షత్ర స్థాయిలో తనిఖీ చేసి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరం లో డ్రైన్ లను శుభ్రం చేయడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను రూపొందించి అందుకు అనుగుణం గా షెడ్యూలు తయారు చేసి ,వారం రోజుల వ్యవధి అనంతరం మళ్లీ డ్రైన్ ను తిరిగి శుభ్రపరిచేలా ప్రణాళికలు ఉండాలని, శానిటేషన్ విధులను నిర్వహించడానికి వచ్చే క్రమంలో సిబ్బంది చేతి గ్లౌజులు విజిబుల్ జాకెట్ లు పి పి ఈ కిట్ లను వెంట తెచ్చుకోవాలని, సైడ్ కాలువ లను నిర్దేశిత సమయం లో శుభ్రపర్చాలని వారానికి ఒకసారి డ్రైన్ లను శుభ్రం చేసేలా ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ముందుకు వెళ్లాలని, డ్రైన్ లను శుభ్రపరచిన తర్వాత స్థానికులతో సంతకాలు తీసుకోవాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మ సురేందర్ ఏం హెచ్ ఓ డా. రాజేష్ శానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను జవాన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కు గుర్తింపు తెచ్చిన గొల్లభామ చీరలు.

- జిల్లా కలెక్టర్ కే హైమావతి



**సిద్ధిపేట జనవరి10 (సమయం న్యూస్) :** మన జిల్లాలో తయారైన గొల్లబామ చీరల వలన జిల్లాకు మంచి గుర్తింపు లభించిందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.

శనివారం సిద్దిపేట పట్టణంలోని తుమ్మ లక్మణ్ గృహం లో గొల్ల బామ చీరలను జిల్లా కలెక్టర్ క్షత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ రంగులలో చీరలను చూసి మంత్ర ముగ్ధులయ్యారు. మహిళలు చూడగానే ఆకట్టుకునే విధంగా చీరలు ఉన్నాయని తెలిపారు. గొల్ల బామ చీరల చరిత్ర, నేసే విధానం, ఇతరత్ర వివరాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అంతర్జాతీయ ఖ్యాతి ఘటించిన గొల్ల బామ చీరలను జిల్లాకు ఒక బ్రాండ్ అని తెలిపారు. గొల్ల బామ చీరలను ప్రతి మహిళకు చేరేలా ప్రమోట్ చేయడం ప్రమోట్ చేసే బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. కలెక్టర్ వెంట ఏడి హ్యాండ్లూమ్స్ సాగర్ తదితరులు ఉన్నారు. అనంతరం అక్బర్ పేట-భూం పల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ నుండి సిబ్బంది వరకు రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు

## రెండు రోజుల పాటు మెదక్ పట్టణంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం...

- మెదక్ విద్యుత్తు శాఖ ఏఈడీ మోహన్‌బాబు

**మెదక్ జనవరి 10(సమయం న్యూస్) :** జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మరమ్మతులు, ఎర్తింగ్‌తో పాటు ఆయా పనులు నిర్వహించనున్నందున శనివారం, ఆదివారం (ఈనెల 10,11న) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్ బాబు, టౌన్ ఏఈ నవీన్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు మెదక్ పట్టణంలోని అన్ని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మరమ్మతులు చేపడతామని...అదే సమయంలో అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టిన అనంతరం తిరిగి వెంటనే విద్యుత్తు సరఫరా పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. విద్యుత్తు సమస్యలు పరిష్కరించి నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందించేందుకు మరమ్మతు పనులు చేపడుతున్నందున పట్టణ ప్రజలు, వినియోగదారులు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు, ఏఈ నవీన్ కోరారు.

## రివర్ ఫెస్టివల్ లో బాగంగా ప్రతి ఆదివారం భద్రాచలంలో గోదావరి నది హారతి

- ప్రజల సూచనలతో ప్రతి ఆదివారం...స్థలం : భద్రాచలం గోదావరి ఘాట్
- సమయం : సా. 5.00 -- 6.30 గంటలు

**కొత్తగూడెం జనవరి 10( సమయం న్యూస్). :**ఏరు -- ది రివర్ ఫెస్టివల్ లో భాగంగా 27.12.2025 తేదీ నుండి భద్రాచలం గోదావరి ఘాట్ వద్ద గోదావరి నది హారతి కార్యక్రమం ప్రారంభం అయినట్లుజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు, భక్తులు, పండితుల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, ప్రజల సౌకర్యం మరియు స్థానిక సంప్రదాయాల పరిరక్షణ దృష్ట్యా, ఈ నెల 11వ తేదీ నుండి ఇకపై ప్రతి ఆదివారం గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గోదావరి నది ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, నది సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ఇవే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని గోదావరి నది పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారూ.

## వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి.

- ప్రజలకు ఉపాధి,పంచాయతీలకు పాలన హక్కులు కల్పించాలి...
- మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్



**మహబూబాబాద్ జనవరి10( సమయం న్యూస్). :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కలరాస్తూ గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారలను నిర్వీర్వం చేసింది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం mgnregs స్థానంలో తీసుకొచ్చిన వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ చట్టం ( వీబీజీ రామ్ జీ ) గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పేద ప్రజల పైన ప్రమాదకరమైన విధమైన మార్పుల ను పూర్తిగా తిప్పి కొట్టాలని అన్నారు...అంతే కాకుండా బీజేపీ కేంద్రంలో తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల పేద ప్రజలు ఉపాధిని కోల్పోతారని అంతేకాకుండా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుంది. మరియు దినసరి కూలీలకు కనీస వేతనాల కన్నా తక్కువ వేతనాలు చెల్లించి దోపిడి చేస్తారని దీనివల్ల ముఖ్యంగా మహిళలు ఉపాధి అవకాశాలు కోల్పోతారని దళిత ఆదివాసి గిరిజనుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని రానున్న రోజుల్లో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగి గ్రామీణ జీవన ప్రమాణాలు కూలిపోతాయని అంతే కాకుండా గ్రామంలో నిర్మించే ఆస్తులపైన ప్రజల హక్కులు కోల్పోతారని ప్రజల ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ఇప్పుడు పనులు గ్రామసభ నిర్ణయం పై కాకుండా ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని తాత చట్టంలో గ్రామసభలు పంచాయతీ పనులు వాటిక అయ్యే ఖర్చులను గ్రామ పరిధిలోనే నిర్ణయించేవి కానీ ఇకపై పనులు నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది...ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు డా ఉమా మురళి నాయక్ వెంట మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళి నాయక్, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్, అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు సాయి పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ,పట్టణ నాయకులు ,ఖలీల్ , ఎడ్ల రమేష్ ,పద్మం ప్రవీణ్, దిలీప్, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# అగ్గనూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన విహారం



**యాలాల మండలం, జనవరి,10(సమయం న్యూస్) :** అగ్గనూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ఒకరోజు విజ్ఞాన విహారానికి తీసుకువెళ్లారుఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రముఖ విద్యా--సాంస్కృతిక కేంద్రాలను విద్యార్థులు సందర్శించారు. ఈ టూర్‌లో భాగంగా సాలార్ జంగ్ మ్యూజియం, నక్షత్రశాల (ప్లానిటేరియం), బిర్లా మందిర్, ఎన్‌టీఆర్ గార్డెన్లను విద్యార్థులకు చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ ఆనంద్ మాట్లాడుతూ సాలార్ జంగ్ మ్యూజియంలో ప్రాచీన వస్తువులు, చారిత్రక కళాఖండాలను ఆసక్తిగా వీక్షించిన విద్యార్థులు, నక్షత్రశాలలో ఖగోళ విజ్ఞానంపై అవగాహన పొందారని విజ్ఞాన విహారం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానాసక్తి పెరగడంతో పాటు సామాజిక, సాంస్కృతిక అవగాహన పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురహరినాథ్, సంజీవ్ కుమార్, శ్రీలత పాల్గొన్నారు. ఇలాంటి విద్యా టూర్లు పిల్లల సర్వతోముఖ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని గ్రామస్తులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తంచేశారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నేడు కొడంగల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పర్యటన



● సన్నాహక సమావేశం

**కొడంగల్ మున్సిపల్, జనవరి,10(సమయం న్యూస్) :** కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి, కొడంగల్ మున్సిపల్(పట్టణ) కేంద్రాలలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పర్యటించానున్నారు. కొడంగల్ పట్టణ కేంద్రంలోని మధుసూదన్ రెడ్డి (న్యాయవాది) ఇంటి దగ్గర ఉదయం.10 గంటలకు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సమావేశ కార్యక్రమంలో పాల్గొం టరు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు కోస్గి మున్సిపల్ (పట్టణ )కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ నందు మున్సిపల్ ఎన్నికల సందర్బంగా సమావేశ కార్యక్రమంలో పాల్గొంటరు. కావున ఈ కార్యక్రమానికి ఆయా మండలాల, బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొనవాల్సిందిగా కోరుకుంటున్నాము.



## పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో ముగ్గుల పోటీలు.

**పెద్ద పల్లి జనవరి 10( సమయం న్యూస్) :** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలో వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, పారామెడికల్ స్టాఫ్, సపోర్టింగ్ స్టాప్ మరియు మిగతా సిబ్బంది పాల్గొన్నారు. పోటీలో గెలిచిన వారిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు అభినందించడం జరిగింది వీరితోపాటు ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరిని కూడా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్, ఆర్ ఎం ఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ నర్సింగ్ సూపరింటెండెంట్ జమున మరియు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.



## జనవరి 11న రామగుండం మంత్రుల పర్యటన.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంత్రుల పర్యటన పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**రామగుండం, జనవరి -10:(సమయం న్యూస్). :** జనవరి 11న రామగుండం నగరంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించ నున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 11న ఆదివారం ఉదయం 11.00 గంటలకు రామగుండం నగరంలో మంత్రులు పర్యటించి నగరం లోని వివిధ డివిజన్ లలో చేపట్టబోయే 80 కోట్ల 52 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా యు ఐ డి ఎఫ్ నిధులతో చేపట్టనున్న 88 కోట్ల 90 లక్షల రూపాయల విలువైన నీటి సరఫరా పైప్ లైన్ల నిర్మాణ పనులు , రహదారులు & భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న రూ 6.5 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయను న్నారని తెలిపారు. అనంతరం గోదావరి ఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదా నంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని లబ్దిదారులకు ఇందిరమ్మ పథకం ఇం డ్ల పట్టాలు , రెండు పడక గదుల ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేస్తారని, ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణు గోపాల రావు , పెద్దపల్లి ఎం.పి గడ్డం వంశీకృష్ణ , ఎం ఎల్ సి లు అంజిరెడ్డి , మల్క కొమురయ్య , తానిపర్తి భాను ప్రసాద్ ,ఎల్ . రమణ పజా ప్రతినిధులు పాల్గొంటారని , లబ్దిదారులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# మాతా శిశు మరణాల నివారణే లక్ష్యం

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ జనవరి 10( సమయం న్యూస్):** మాతా శిశు మరణాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది పనిచెయ్యాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. శనివారం స్థానిక రిమ్స్ ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, వివిధ విభాగాల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ముందుగా ప్రసూతి వైద్య సేవలు, టీఫా స్కానింగ్, 108 వాహన సేవలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని, ఈ సంవత్సరంలో మత శిశు మరణాలను పూర్తిగా నివారించి,సంకల్ప ప్రాజెక్ట్ ద్వారా 2027 నాటికి నవజాత శిశువుల మరణాల రేటును సింగిల్ డిజిట్‌కు తగ్గించాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని. తల్లిబిడ్డల ప్రాణాలను కాపాడటానికే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాతా శిశు మరణాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది పనిచెయ్యాలని ఆదేశించారు. రిమ్స్ ఆసుపత్రికి వచ్చే గర్భిణీల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మాతా శిశు మరణాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు ఆసుపత్రిలో చేరినప్పటి నుండి, డెలివరీ చేసే ముందు, ప్రసవ సమయంలో, ప్రసవం జరిగిన తర్వాత కూడా నిరంతర వైద్య పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. కార్డియాలజీ, రేడియాలజీ, గైనకాలజీ విభాగాలు పరస్పర సహకారంతో పనిచేయాలన్నారు. గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడానికి టిఫా, ఎన్‌టీ+ స్కానింగ్ లు అత్యంత కీలకమని, దీనిపై రేడియాలజీ విభాగం అప్రమత్తంగా ఉండాలని, డీఎంహెచ్ఓ, రేడియాలజీ విభాగాలు పటిష్ట నిఘా ఉంచాలన్నారు. స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, హైరిస్క్ కేసులు, హాజరు, ఇతర సమస్యలను పరిష్కారానికి హెచ్ఓడీలు, డ్యూటీ డాక్టర్లు, పీజీలు, సీనియర్ రెసిడెంట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. అత్యవసర సమయాల్లో 108 వాహన సేవలు సకాలంలో అందేలా చేసుకోవాలని సూచించారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు తమ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ, రోగులకు భరోసా కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి సాధన, వైద్యులు అనంత రావు, దీపక్, రేడియాలజీ విభాగాధిపతి కళ్యాణ్ రెడ్డి, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన నైపుణ్యాలతోనే యువతకు ఉపాధి అవకాశాలు.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 10( సమయం న్యూస్) :** వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ పోతేనే యువత తమ భవిష్యత్తును అభివృద్ధి పథంలోకి తీసుకురాగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో లెర్నెన్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ఎంఆర్ఎఫ్ (వీ=ఫీ) ప్రైవేట్ లిమిటెడ్ వారి స్కీమ్ ద్వారా అప్రెంటిస్‌షిప్ శిక్షణతో పాటు, రేన్ (మద్రాస్) లిమిటెడ్ సంస్థ ద్వారా జబీజ మిషన్లపై అప్రెంటిస్‌షిప్ మరియు బ్యాచిలర్ / డిప్లొమా ఇన్--వోకేషనల్ కోర్సుల్లో రెండు సంవత్సరాల శిక్షణ కోసం నిర్వహించిన ఓరియెంటేషన్ & సెలక్షన్ ప్రోగ్రామ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. నైపుణ్యాలు ఉంటేనే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంపొందించాలనే లక్ష్యంతోనే ఈ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అప్రెంటిస్‌షిప్ శిక్షణలో ఉచిత శిక్షణతో పాటు స్టైపెండ్ సౌకర్యం, 100 శాతం ప్లేస్‌మెంట్ సపోర్ట్ అందిస్తున్నట్లు వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మల్టీ స్కిల్స్ అవసరమని, యువత నిరంతరం నేర్చుకునే దృక్పథాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. యువత తమ లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో తన చిన్ననాటి అనుభవాలను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. తాను పేద కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగానని తెలిపారు. తన తండ్రి ఐటీఐ చదివారని, కుటుంబంలో పెద్దగా చదువుకున్న వారు ఎవరూ లేరని అన్నారు. తాను ఈ స్థితికి చేరుకోవడానికి ఎన్నో పనులు చేశానని, ఎంతో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నానని గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని, వాటికి భయపడి ఒకేచోట కూర్చుంటే విజయం దక్కదని అన్నారు. కష్టాలను అధిగమించి ఓర్పు తో ముందుకు వెళ్లిన వారే విజయతీరానికి చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ అప్రెంటిస్‌షిప్‌లో మంచిగా శిక్షణ తీసుకొని, యువత ఉద్యోగాలను సాధించి జిల్లాకు, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సెలక్షన్ ప్రోగ్రామ్‌కు హాజరుకాలేకపోయిన అభ్యర్థుల కోసం జనవరి 21న మరోసారి ట్రైనింగ్ & సెలక్షన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సెలక్షన్‌లో ఎంపిక కాలేకపోయినా అభ్యర్థులు నిరాశ చెందకుండా, మరింతగా ప్రిపేర్ అయి భవిష్యత్తులో ఇంకా మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 107 మంది యువకులు హాజరుకాగా, వీరిలో 92 మంది తమ వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించి, వారిలో 57 మందిని వివిధ ప్రతిష్టాత్మక పరిశ్రమలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఇందులో కంపెనీకి 39 మంది, ఘుబవ (మీటుబెటుం) గాబఎఈబం కంపెనీకి 14 మంది,టైచ కం పెనీకి 4 మంది యువకులు ఎంపికయ్యారని తెలిపారు. వీ=ఫీ కంపెనీలో శిక్షణ కాలంలో మొదటి సంవత్సరంలో నెలకు రూ.17,500, రెండో సంవత్స రంలో రూ.18,500, మూడో సంవత్సరంలో రూ.19, 500 స్టైపెండ్ అందజేయబడుతుందని తెలిపారు. ఇందు లో వసతి సౌకర్యం కోసం రూ.1,000, క్యాంటీన్ సదుపా యం కోసం రూ.350, బస్ సౌకర్యం కోసం రూ.500గా మొత్తం రూ.1,850 మినహాయించి మిగిలిన మొత్తాన్ని స్టైపెండ్ రూపంలో యువతకు చెల్లించబడుతుందని వివరించారు. రానే (మద్రాస్) కంపెనీ వారి శిక్షణ కాలంలో మొదటి సంవత్సరంలో నెలకు రూ.15, 200, రెండో సంవత్సరంలో రూ.16,200 స్టైపెండ్ అందజేస్తారని, శిక్షణ పూర్తయిన అనంతరం ఎంపికైన యువతకు ప్రారంభ జీతంగా నెలకు రూ.22,000 చెల్లించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కంపెనీ సూపర్‌వైజర్ అమృత్ రాజు, రానే మద్రాస్ కంపెనీ నుండి రిక్రూట్‌మెంట్ -- అసిస్టెంట్ మేనేజర్ బిస్వజిత్ ఖుంటియా, నుండి బి.నీలయ్య, ఏపీఎం లు ఎల్.వెంకయ్య, జి. ప్రసాద్ రెడ్డి, ఏ. నాగేశ్వర రావు, ఈ.డి.యం కలెక్టరేట్ టెక్నికల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# పండుగలకు ఊరేళ్తున్నారా..! ఈ జాగ్రత్తలు పాటించండి.!!

-- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్



**మహబూబాబాద్ జనవరి10( సమయం న్యూస్).** సంక్రాంతి పండుగ సందర్భంగా అనేక మంది తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ సమయంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు కూడా పోలీసులకు సహకరించి భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.

సంక్రాంతికి ఊరెళ్లే వారికి మహబూబాబాద్ జిల్లా పోలీసుల సూచనలు..

జిల్లాలోని కాలనీలు, ఇళ్లు, షాపులు, అపార్టుమెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

ఇంట్లో లేని సమయంలో నమ్మకమైన ఇరుగు--పొరుగు వారిని ఇంటిని గమనించమని చెప్పాలి.

విలువైన వస్తువులను ద్విచక్ర వాహనాల డిక్కీలు లేదా కార్లలో వదిలివేయరాదు.

వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు.

బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా మీతో పాటు తీసుకెళ్లాలి.

ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.

గేటుకు తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగలు పడే అవకాశం ఎక్కువ ఉంది.

ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైట్ వెలిగించి ఉంచడం మంచిది.

ఇంటి ముందు చెత్త, పత్రికలు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూడాలి.

పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.

విలువైన వస్తువులు, ఆర్థిక విషయాలను ఇతరులతో పంచుకోవద్దు.

వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ తప్పనిసరిగా వేయాలి.

ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం.

టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవచ్చు.

ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ లేదా నాణ్యమైన సెక్యూరిటీ లాక్ వాడాలి.

సీసీ కెమెరాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలి, డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో ఉంచాలి.

హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా మొబైల్ నుంచే ఇంటిని ప్రత్యక్షంగా చూడవచ్చు.

దృఢమైన తలుపులు, నాణ్యమైన గ్రిల్స్‌తో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకోవాలి.

కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.

ప్రజలు పోలీస్ గస్తీకి సహకరించాలి, బీట్ కానిస్టేబుల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలి.

అనుమానితుల కదలికలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి.

ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.

నమ్మకమైన వాచ్‌మెన్ / సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి.

కాలనీవాళ్లు కమిటీలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకోవాలి.

అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలి.

సోషల్ మీడియాలో మీ ప్రయాణ వివరాలు షేర్ చేయకపోవడం మంచిది.

దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా, ఫోన్ నంబర్‌ను పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి. అనుమానాస్పద కదలికలపై డయల్ 100 లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి.

# మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కల్పించాల్సిందే

- పూలే దంపతులకు భారతరత్న అవార్డులు ఇచ్చి కేంద్రం గౌరవించాలి
- పార్లమెంటులో పోలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలు నెలకొల్పాలి
- బీసీ రిజర్వేషన్లు 42 శాతం మించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి
- సావిత్రిబాయి జయంతి ఉత్సవ సభలో బీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



**నిజామాబాద్ జనవరి10( సమయం న్యూస్) :** బీసీ మహిళలకు ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లు ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాల్సిందేనని బీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు నేడు నిజామాబాద్ పట్టణంలోని న్యూ అంబేద్కర్ ఆడిటోరియంలో బీసీ ఉపాధ్యాయ సంఘం నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలను జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు ఆర్ భూపతిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారికి విఠల్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు ముందుగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి సావిత్రిబాయి పూలే జయంతి రోజైన జనవరి మూడో తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం అధికారికంగా ప్రకటించిందని, అదేవిధంగా హైదరాబాదులో పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు, ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా సామాజిక సంఘసంస్కర్త అయినటువంటి మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే పుణ్య దంపతులకు భారతరత్న అవార్డులు ప్రకటించి గౌరవించాలని అలాగే వారి విగ్రహాలను భారత పార్లమెంటులో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో చట్టసభలలో మూడోవంతు రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్లో చట్టం చేసిందని, ఈ చట్టం వలన బీసీ మహిళకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన తెలిపారు ప్రస్తుతం అసెంబ్లీలో కొనసాగుతున్న అగ్రకులాలే తరతరాలుగా తిష్ట వేశారని, మహిళా బిల్లు పేరుతో వారి భార్యలు వారి కుటుంబ సభ్యులు మాత్రమే చట్టసభలోకి రాగలుగుతారని అవమానాలను, వివక్షత ఎదుర్కొన్నటువంటి బీసీ మహిళలకు బీసీలకు సబ్ కోటా కూడా లేకపోవడంతో చట్టసభలోకి వచ్చే అవకాశం లేదన్నారు అందుకే మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించినప్పుడే మహిళా బిల్లుకు పరిపూర్ణత వస్తుందని ఆయన తెలిపారు బీసీల విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామని, ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎజెండాగా చేసుకునేలా అన్ని పార్టీలపై ఒత్తిడి పెంచామని ఆయన వెల్లడించారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సహకార ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పూలే సావిత్రిబాయి పూలే ఆశయాలను బీసీ సమాజం ముందుకు తీసుకుపోవాలని ఊరికి ఒక మహాత్మ పూలే, ఇంటికొక సావిత్రిబాయి పూలేలు కావాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు ఇచ్చారు నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు ఆర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే తెలంగాణలో కులగనని నిర్వహించి బీసీల జనాభా 56% ఉందని అధికారికంగా వెల్లడించామని బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన కేంద్రంలో కొద్దిగా కూడా చలనం లేదని, బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత బిజెపి నేతలపై ఉన్నప్పటికీ అది విస్మరించి, బీసీ రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంలో అర్థం లేదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు రాజకీయాల కచ్చితంగా ఐక్యంగా ఉంటే సాధించలేనిదంటు ఏదీ లేదని ఐక్యమత్యం ద్వారానే బీసీలు అభివృద్ధి చెందుతారని భూపతి రెడ్డి తెలిపారు జయంతి ఉత్సవాల సందర్భంగా వివిధ రంగాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన మహిళలకు, సామాజిక సేవ లో నిమగ్నమైన మహిళలకు సావిత్రిబాయి పూలే అవార్డులతో సత్కరించారు బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్,గోపాల కృష్ణ చారి, నరాల సుధాకర్, శ్రీలత, యన్ విజయలక్ష్మి, బుస్స ఆంజనేయులు, శ్రీనివాస్, రమణ, కరిపె రవీందర్ పాల్గొన్నారూ.

## తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రంలో ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**హన్మకొండ జనవరి10( సమయం న్యూస్) :** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బి .సి, మైనవరిటీ మరియు దివ్యనగుల నిరుద్యోగులకు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రం ద్వారా 5 మాసాల పాటు వివిధ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల తో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్ మరియు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు 09.01.2026 నుంచి 30.01.2026 వరకు httptsstudycirclecoin వెబ్ సైట్ నందు వార్షిక ఆదాయం 3 లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవలయును. అర్హులైన వారికి 08.02.2026 (ఆదివారం) న తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే హన్మకొండలో 11.00 గా.వీ నుండి 1.00 గ్రా.వీ వరకు పరీక్ష నిర్వహించబడుతుంది. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 20.02.2026 నుంచి 19.07.2026 వరకు =జ కాలనీ వడ్డేపల్లి, హన్మకొండ నందు గల స్టడీ సర్కిల్ లో తరగతులు నిర్వహించబడుతాయి. శిక్షణ కాలమలో ఉచిత భోజన, వసతితో కూడిన అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇంతకు ముందు ఏదేని ప్రభుత్వ సంక్షేమ శాఖ ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులు. పూర్తి వివరములకు httptsstudycirclecoin లో చూడగలరూ.ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి అని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ హన్మకొండ జిల్లా అధికారి బి.నిర్మల గారు షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకులు డా.కె.జగన్ మోహన్ తెలిపినారు.

## పరిగి--లక్నాపూర్ డబల్ రోడ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి

- రవాణ సౌకార్యాలను పెంచే ప్రధాన మార్గం- ఎమ్మెల్యే





**పరిగి మండలం, జనవరి,10(సమయం న్యూస్) :** పరిగి నుండి లక్నాపూర్ ప్రాజెక్ట్ వరకు రూ.4.20 కోట్లతో నిర్మిస్తున్న డబల్ రోడ్ పనులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్వయంగా జెసిబి నడిపి, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ రోడ్డు వికారాబాద్,తాండూరు నియోజకవర్గాలకు అనుసంధానం అని,రవాణా సౌకర్యాలను పెంచే ప్రధాన మార్గంగా ఈ రోడ్డు మారుతుందని తెలిపారు.

## లక్నాపూర్ ప్రాజెక్టు దగ్గర 6.83 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



**పరిగి,మండలం,జనవరి,10(సమయం న్యూస్) :** పరిగి మండలం లక్నాపూర్ ప్రాజెక్టు సమీపంలో రూ.6 కోట్ల 83 లక్షల వ్యయంతో చేపట్టనున్న పునరుద్ధరణ,సుందరీకరణ పనులను పరిగి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,అధికారులతో కలిసి ప్రారంభించారు.అనంతరం లక్నాపూర్ ప్రాజెక్టులో ఎమ్మెల్యే టిఆర్ఆర్ స్థానిక నాయకులతో కలిసి బోటులో వెళ్లి బోటింగ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ... లక్నాపూర్ ప్రాజెక్టులో ఇప్పటికే బోటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని,రానున్న రోజుల్లో మరొక పెద్ద బోటును మరియు రెండు చిన్న బోట్లను ఏర్పాటు చేయడానికి సంబంధించిన టెండర్లు పిలవబడిందని తెలిపారు.అంతేకాక ప్రాజెక్టు సమీపంలో రూ.10 కోట్లతో కాటేజీలు కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.దీనివల్ల ప్రాంతంలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

# మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోగొట్టుకున్న దొంగిలించబడిన 1039 మొబైల్ ఫోన్ల రికవరీ

- మల్కాజిగిరి పోలీసులచే రూ. 2 కోట్ల 8 లక్షల విలువైన ఫోన్లు స్వాధీనం



**మల్కాజి గిరి జనవరి10( సమయం న్యూస్). :** ఈ రోజుల్లో మొబైల్ పరికరాల వాడకం పెరగడం వల్ల మొబైల్ ఫోన్ల దొంగతనాలు/పోగొట్టుకోవడం పెరుగుతున్నాయి. తర్వాత ఈ ఫోన్‌లను వివిధ వ్యక్తులు రకరకాల మార్గాల ద్వారా పొంది ఉపయోగిస్తున్నారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ అనేది ఇటువంటి మొబైల్ ఫోన్‌లను గుర్తించడానికి ఒక సౌకర్యం.మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ శ్రీ అవినాష్ మొహంతి, ఐపిఎస్ ఆదేశాల మేరకు, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రీ పోర్టల్ సహాయంతో పోగొట్టుకున్న/దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను రికవరీ చేయడానికి సిసిఎస్ ఎల్బీ నగర్ మరియు మల్కాజిగిరిలో ఐటి సెల్ సహాయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేక బృందాలు ఆరు నెలల వ్యవధిలో రూ. 2 కోట్ల 8 లక్షల విలువైన సుమారు 1039 మొబైల్ ఫోన్‌లను రికవరీ చేశాయి.

1 ఎల్బీ నగర్.. 739
2 మల్కాజిగిరి.. 300
మొత్తం.. 1039

ఈ సంవత్సరం ఇప్పటివరకు, సుమారు 4733 మొబైల్ ఫోన్‌లు (పైన పేర్కొన్న రికవరీతో సహా) రికవరీ చేయబడ్డాయి.ఈరోజు అంటే, 08వ జనవరి, 2025న, మల్కాజిగిరి పోలీసులు మొబైల్ ఫోన్‌లను వాటి అసలైన యజమానులకు అందజేశారు మరియు వారితో మాట్లాడి, ఈ విషయంలో మల్కాజిగిరి పోలీసుల పనితీరుపై వారి అభిప్రాయాన్ని తీసుకున్నారు. మొబైల్ ఫోన్‌లలో నిల్వ ఉన్న విలువైన సమాచారాన్ని రక్షించుకోవాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. తమ మొబైల్ పరికరాలను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందుకున్నందుకు అసలైన యజమానులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు మరియు ఈ విషయంలో మల్కాజిగిరి పోలీసుల పనిని ప్రశంసించారు.శ్రీ కె. గుణ శేఖర్, ఐపిఎస్, డిసిపి క్రైమ్స్, శ్రీ సిహెచ్. రామేశ్వర్, అదనపు డిసిపి క్రైమ్స్, శ్రీ కరుణ సాగర్ ఎసిపి క్రైమ్స్, సిసిఎస్ ప్రత్యేక బృందాలు మరియు ఐటి సెల్ అధికారులు ఈ విషయంలో కృషి చేశారు.ప్రతి సిసిఎస్‌లో ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, ఏఎస్ఐ, హెచ్‌సి, పిసిలతో పాటు సిఇఐఆర్ పోర్టల్ ఇన్‌ఛార్జ్‌లతో కూడిన ప్రత్యేక బృందాలు, శ్రీ సిహెచ్. రామేశ్వర్, అదనపు డిసిపి క్రైమ్స్, శ్రీ కరుణ సాగర్ ఎసిపి క్రైమ్స్ నోడల్ అధికారులుగా వ్యవహరించి ప్రత్యేక బృందాల పనిని పర్యవేక్షించారు.

ప్రజలకు సూచనలు:-దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను కొనడం మరియు అమ్మడం నేరం.అధీకృత బిల్లు లేకుండా మొబైల్ ఫోన్‌లను కొనవద్దు.మొబైల్ పరికరంలో వినియోగదారుడి వ్యక్తిగత డేటా ఉంటుంది. ప్రయాణాలు చేస్తున్నప్పుడు మరియు రద్దీగా ఉండే ప్రాంతాల్లో తిరుగుతున్నప్పుడు మొబైల్ ఫోన్‌లను సరిగ్గా భద్రపరచండి.

నేరస్థులు నేర కార్యకలాపాలు మరియు సైబర్ నేరాల కోసం దొంగతనం మొబైల్‌లను ఉపయోగించవచ్చు. బలమైన భద్రతా పాస్‌వర్డ్‌లను ఉపయోగించండి మరియు find my device సెట్టింగ్‌ను సక్రియం చేయండి.

విలువైన సమాచారం కోల్పోకుండా ఉండటానికి ఎప్పటికప్పుడు బ్యాకప్ డివైజ్ డేటా.మొబైల్ పోయినా లేదా దొంగిలించబడినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయండి

# చిన్నపిల్లల కిడ్నాప్ పాల్పడుతున్న ముఠా అరెస్ట్

- వరంగల్ నగరంలో చిన్నపిల్లల కిడ్నాప్లకు పాల్పడుతున్న
- నిందితులను కాజిపేట్ పోలీసులు మరియు టాస్క్ ఫోర్స్
- పోలీసులు సంయుక్తంగా కలసి అరెస్ట్ చేశారు.వరంగల్ సి పి.

**హన్మకొండ జనవరి10( సమయం న్యూస్). :**పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు:

1)కొడుపాక నరేష్ వయస్సు: 42 సంవత్సరాలు గ్రామం ఘవాపూర్ గ్రామం, పెద్దపల్లి జిల్లా మరియు 2)వెల్పుల యాదగిరి, వయస్సు: 32 సంవత్సరాలు, నివాసం శాంతినగర్, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి జిల్లా కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మీడియా సమావేశం వివరాలు వెల్లడిస్తూగత డిసెంబర్ నెల 28వ తేదీన తెల్లవారుజామున కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్ పాత్ పైన నిద్రిస్తున్న కన్నా నాయక్ కుమారుడైన 5 నెలల వయసున్న మల్లన్న అనే బాలుడిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంగటనలో బాలుడి తండ్రి కన్నా నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు.ఇట్టి కేసు దర్యాప్తులో భాగంగా కాజిపేట్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందాలుగా ఏర్పడి విచారించగా నేరాస్తలం లో లభించిన ఆధారాలతో పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు ఇద్దరు ఈ రోజు ఉదయం అద్దెకు తీసుకున్న కారులో మళ్ళీ చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేద్దామని ప్రయత్నిస్తున్న సమయంలో అనుమనస్పదంగా కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫూట్ పాత్ వద్ద రెక్కి నిర్వహిస్తున్న ఇద్దరు నిందితులను కాజీపేట పోలీసులు పట్టుకొని విచారించగా వాళ్లు 28 డిసెంబర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబు కిడ్నాప్ తో పాటుగా గతంలో నలుగురు చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేసినట్టుగా ఒప్పుకున్నారు. ఇట్టి పిల్లలను వీళ్ళు పిల్లలు కలగలేని దంపతులకు అనాధాశ్రమాల నుంచి తీసుకొచ్చి ఇస్తున్నట్టుగా నమ్మబలికి డబ్బులకు అమ్ముకున్నారు.28 డిసెంబర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబుని జన్నారం మండలం లింగయ్యపల్లీ గ్రామంలో, ఇదే విదంగా గతంలో ఇద్దరు నిందితులు కిడ్నాప్ చేసిన నలుగురు పిల్లల్లో 2025 ఆగస్టు లో వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్లాట్ఫాం పైన తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను మంచిర్యాల జిల్లా నస్పూర్ లో, 2023 అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నందు తల్లిదండ్రులతో నిద్రిస్తున్న మూడు సంవత్సరాల బాబును జన్నారం మండలంలో, 2025 అక్టోబర్ నెలలో మంచిర్యాల రైల్వే స్టేషన్ ముందు తల్లిదండ్రులతో నిదురిస్తున్నటువంటి 05 నెలల పాపను మంచిర్యాలలో మరియు 2025 జూన్ నెలలో రామగుండం రైల్వే స్టేషన్ ముందు తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను జగిత్యాల జిల్లాలో అమ్మినారు. ఇట్టి నేరస్తుల నేర ఒప్పుకోలు ఆధారంగా కాజీపేటలో అపహరణకు గురైన ఐదు నెలల బాబు మల్లన్నతో పాటుగా మిగతా నలుగురు పి ల్లల పిల్లలను రెస్క్యూ చేయడం జరిగింది. ఎలాంటి చట్టబద్ధ ఆధారాలు లేకుండా కొనుగోలు చేసిన దంపతులను కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది.చిన్నపిల్లల కిడ్నాప్లకు పాల్పడుతున్న నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్కోర్స్, కాజీపేట పోలీస్ స్టేషన్కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు.ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, టాస్క్ ఫోర్స్, కాజీపేట ఏసీపీ లు మధుసూదన్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది తో పాటు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు పాల్గొన్నారు



# ఏఐ ఒక ప్రత్యామ్నాయ అప్లికేషన్ మాత్రమే, మనుషులను రీప్లేస్ చేయలేదు

● నైపుణ్యం ఉన్నవాళ్లకు అంతర్జాతీయంగా మంచి అవకాశాలు ఉన్నాయి

● న్యూయార్క్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్, అకడమిక్ కౌన్సిలర్ రాజశేఖర్ వంగపాటి

**న్యూ యార్క్ అమెరికా జనవరి10( సమయం న్యూస్) :** నిజాం కాలేజీలో ఇగ్నో స్టడీ సెంటర్(ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ), నైటా (న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం) సంయుక్తంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఆందోళనలు, అమెరికా యూనివర్సిటీల్లో అడ్మీషన్లు, ఉద్యోగ అవకాశాలపై సెమినార్ ను నిర్వహించాయి.

న్యూయార్క్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్, అకడమిక్ కౌన్సిలర్ రాజశేఖర్ వంగపాటి ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఏ.ఐను (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ఒక సాఫ్ట్ వేర్ ఆధారిత అప్లికేషన్ గా మాత్రమే చూడాలని, హ్యూమన్ రిసోర్స్ ను ఏ.ఐ పూర్తిగా రీప్లేస్ చేయలేదని రాజశేఖర్ అన్నారు. అంతర్జాతీయంగా చర్చిస్తున్న విషయాలను, ఆందోళనలను పరిగణలోకి తీసుకుని ఈ విషయంపై మరింత చర్చ జరగాల్సిఉందని ఆయన అన్నారు. అమెరికా యూనివర్సిటీల్లో ప్రవేశాల కోసం మెరుగైన అకడమిక్ గ్రేడ్స్ తో పాటు భాషా నైపుణ్యం, ఇతర సామాజిక అంశాలపై పట్టు ఉండటం అవసరమని తెలిపారు. ప్రస్తుత రాజకీయ, భౌగోళిక పరిస్థితుల వల్ల ఉద్యోగాలపై తాత్కాలిక ప్రభావం ఉన్నా, రానున్న రోజుల్లో నైపుణ్యం ఉన్నవాళ్లకు అమెరికాలో మెరుగైన ఉద్యోగాలు దొరుకుతాయని అన్నారు. కార్యక్రమంలో ఇగ్నో రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రాజు బొల్ల, అకడమిక్ సిబ్బందితో పాటు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అంతర్జాతీయ విద్యా అవకాశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమాన్ని నైటా ప్రెసిడెంట్ రవీందర్ కోడెల సమన్వయం చేశారు. మంచి అకడమిక్ ప్రోగ్రామ్ ను ఏర్పాటుచేసిన నైటా కార్యవర్గానికి కార్యక్రమంలో పాల్గొన్న వారు అభినందనలు తెలిపారు.

# సంక్రాంతి ప్రయాణాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్: జనవరి10( సమయం న్యూస్)..**సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి గ్రామాలకు వెళ్లే వారికి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టామని రాష్ట్ర రోడ్లు ఢ భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈసారి సుమారు 12 లక్షల వాహనాలు ప్రయాణించనున్నాయని అంచనా వేస్తున్నామని, గత సంవత్సరం 9 లక్షల వాహనాలు వెళ్లి వచ్చాయని తెలిపారు. టోల్ గేట్ల వద్ద భారీ ట్రాఫిక్ ఏర్పడితే టోల్ గేట్లు ఓపెన్ చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రతి 20 కిలోమీటర్లకు అంబులెన్సులు, ఆగిపోయిన వాహనాల తొలగింపుకు క్రేన్లు, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. డీజీపీతో సమన్వయం చేసి భద్రతా ఏర్పాట్లు చేశామని, తెలంగాణ సరిహద్దు వరకు రాష్ట్ర బాధ్యతగా ట్రాఫిక్ నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు.

# ప్రెస్ క్లబ్ జర్నల్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, జనవరి ,10( సమయం న్యూస్).** జర్నలిస్టుల సంక్షమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ రూపొందించిన ప్రెస్ క్లబ్ జర్నల్ ను మంత్రి సచివాలయంలో శనివారం ఆవిష్కరించారు. తెలుగు ఇంగ్లీష్ భాషల్లో ప్రతినెల ప్రెస్ క్లబ్ జర్నలను రూపొందించడం అభినందనీయమని పొంగులేటి సందర్భంగా ప్రశంసించారు. ఈ జర్నల్లో జర్నలిస్టులకు సంబంధించిన సమకాలిన అంశాలు పొందుపరచడం సంతోషకరమని పొంగులేటి గారు చెప్పారు. ప్రెస్ క్లబ్ నూతన పాలకమండలి ఏర్పడి మూడు నెలలు అయినప్పటికీ జర్నలిస్టుల సంక్షమ అభివృద్ధికి వివిధ కార్యక్రమాలను రూపొందించామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ విజయకుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల మంత్రికి వివరించారు. ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రికి వివరించారు. జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ జర్నల్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రెస్ క్ల బ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రమేష్ వైట్ల, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు శంకర్ శీగ, ఎన్ . ఉమాదేవి, రచన ముడుంబై, వనం నాగరాజు, అమిత్ బట్టు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క

**ములుగు జనవరి10( సమయం న్యూస్) :** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు పాల్గొని మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర శాశ్వత అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠామకంగా చేపట్టగా పనులు పూర్తి చేసుకుని ఈ నెల 19 తేదీన ఉదయం 7 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా జాతర ఆలయాన్ని పునఃప్రారంభించడానికి విచ్చేస్తున్న సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆలయ ప్రారంభానికి హాజరై సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకోవాలని పిలుపునిచ్చారుఅదే విధంగా ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు తొందరలోనే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా అదే విధంగా కష్టపడి 20 వార్డులను గెలిపించి ములుగు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని మంత్రి సీతక్క గారు పిలుపునిచ్చారుకాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పార్టీ గుర్తింపు ఉంటుందని పార్టీ కోసం పనిచేయాలని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్లు,వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మేడారం జాతరకు భక్తులకు మెరుగైన వైద్య సేవలు

● 3 హాస్పిటళ్లు.. 30 మెడికల్ క్యాంపులు
● మేడారంలో వైద్య సేవల కోసం ఏర్పాటు
● జాతరకు వెళ్లే రూట్లలో మరో 42 క్యాంపులు
● 35 అంబులెన్సులు.. 3,199 మంది సిబ్బందితో వైద్య సేవలు
● ఏర్పాట్లపై అధికారులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష



**హైదరాబాద్ జనవరి10( సమయం న్యూస్).:** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాల్లో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్రమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.

**50 పడకల ప్రధాన హాస్పిటల్...**జాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ఎనిమిది రూట్లలో క్యాంపులు...**వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ (జుఅ-తీశీబ్వ) మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ - మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

**3,199 మందితో వైద్య సైన్యం...**గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు.

**అత్యవసర సేవలకు 35 అంబులెన్సులు**

గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.

**మందుల కొరత రాకూడదు**

చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.

# కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం

● హార్వర్డ్ యూనివర్సిటీ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించనున్న కేటీఆర్



**హైదరాబాద్ జనవరి10( సమయం న్యూస్).**తెలంగాణ రాష్ట్రం విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందేలా పనిచేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ--పరిశ్రమలు--మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారికి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ, 23వ ఇండియా కాన్ఫరెన్స్ ఎట్ హార్వర్డ్ లో ప్రసంగించాల్సిందిగా మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం అందింది. 'The India We Imagine'అనే థీమ్‌తో ఈ సదస్సు ఫిబ్రవరి 14, 15 తేదీల్లో హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించనున్నారు. ఈ కాన్ఫరెన్స్ అమెరికాలో జరిగే అతిపెద్ద విద్యార్థుల ఆధ్వర్యంలోని ఇండియా కాన్ఫరెన్స్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది. భారత్‌తో పాటు దక్షిణ ఆసియా దేశాల నుంచి వచ్చిన విద్యార్థులు, వ్యాపారవేత్తలు, సాంస్కృతిక రంగ ప్రముఖులు కలిపి వెయ్యిమందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారు.తెలంగాణను భారతదేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో కేటీఆర్ గారు పోషించిన కీలక పాత్రకు గాను హార్వర్డ్ యూనివర్సిటీ ఈ ఆహ్వానం పంపినట్లు పేర్కొన్నది. హైదరాబాద్ ఐటీ ఎకోసిస్టమ్ విస్తరణ, స్టార్టప్ సంస్కృతి అభివృద్ధి, డిజిటల్ గవర్నెన్స్, అర్బన్ ఇన్నోవేషన్, ఇండస్ట్రీ ఆధారిత ఉద్యోగాల సృష్టి వంటి రంగాల్లో కేటీఆర్ గారి నాయకత్వం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిందని ఆహ్వాన పత్రంలో పేర్కొన్నారు. ఈ ఏడాది కాన్ఫరెన్స్‌లోడే--1 (ఫిబ్రవరి 14) హార్వర్డ్ కెనెడీ స్కూల్‌లో పాలన, అభివృద్ధి, పబ్లిక్ పాలసీపై డే--2 (ఫిబ్రవరి 15) హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో వ్యాపారం, ఆంత్రప్రెన్యూర్‌షిప్, గ్లోబల్ ఎకానమీపై చర్చలు జరగనున్నాయి.డే--2లో ప్రసంగించాలని కేటీఆర్ ని కోరిన నిర్వాహకులు.. గతంలో ఈ వేదికపై నీతా అంబానీ, నితిన్ గడ్కరీ, అజీమ్ ప్రేమ్‌జీ, అజయ్ బంగా, జైరాం రమేష్, రజత్ గుప్తా, కరిష్మా కపూర్, సబ్యసాచి వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు ప్రసంగించారు.

# గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తెలంగాణ

● గేమ్ చేంజర్ గా తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ
● "టెక్నాలజీ" డిగ్రీలకే పరిమితం కావొద్దు... దేశ సేవ, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలి
● బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్ లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్ జనవరి10( సమయం న్యూస్).:** తెలంగాణను గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. టెక్నాలజీ కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, దేశ సేవకు, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలన్నారు. శనివారం బిట్స్ పిలానీ-హైదరాబాద్ క్యాంపస్‌లో నిర్వహించిన 'బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఇతర దేశాలు ప్రైవేట్ గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహిస్తే, భారత్ మాత్రం ఆధార్, యూపీఐ వంటి 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ద్వారా ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చిన ఏఐ ఆధారిత 'తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ పరిశోధనలకు గొప్ప ఊతమిస్తో ందన్నారు. త్వరలో ప్రారంభించబోయే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్', 'ఏఐ యూనివర్సిటీ'లు గేమ్ ఛేంజర్‌గా మారి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తాయన్నారు. ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో 'ఇంటెలిజెన్స్ కంటే 'కో-ఆర్డినేషన్' అత్యంత ఖరీదైనదిగా మారిందన్నారు. ఏఐ వినియోగంలో డేటా ప్రైవసీ, ఎథిక్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఆర్ అండ్ డీపై దృష్టి సారించాలని టెక్ కంపెనీలను కోరారు. ఒకప్పుడు స్కేల్, స్పీడ్, వాల్యూయేషన్ ప్రాతిపదికన కంపెనీల సక్సెస్ నిర్ణయించబడేదని.. ఇప్పుడు ఆర్కిటెక్చర్, డేటా ఓనర్ షిప్, డెసిషన్ స్పీడ్ మరియు నమ్మకంపైనే వాటి మనుగడ ఆధారపడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో కేవలం కోడింగ్ తెలిసిన వారి కంటే, సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించగల 'క్రియేటివ్ థింకర్స్'కే జాబ్ మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందన్నారు. 'ఏఐ' ఫలితాలు కేవలం నగరాలకే పరిమితం కాకూడదని, వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లోని గ్రామీణ సమస్యలకు పరిష్కారం చూపేలా పరిశోధనలు జరగాలన్నారు. అప్పుడే టెక్నాలజీ ఫలాలు సామాన్యులకు కూడా అందుతాయన్నారు. 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం కావాలని బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులను, యాజమాన్యాన్ని మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఏఐ, ఇన్నోవేషన్, అకడమిక్ రీసెర్చ్ వంటి అంశాల్లో బిట్స్ పిలానీతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిట్స్ అల్యుమ్ని అసోసియేషన్ చైర్ పర్సన్ ప్రేమ్ జైన్, మ్యాప్ మై ఇండియా ఫౌండర్ అండ్ ఛైర్మన్ రాకేష్ వర్మ, బీజీఎం 2026 చైర్ పర్సన్ అనిత తదితరులు పాల్గొన్నారు.



## చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్

ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్‌గా నిలిచింది. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 20 పరుగులు చేసిన హర్మన్ ఈ రికార్డు సాధించింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మను హర్మన్ అధిగమించింది.నవీ ముంబయి వేదికగా ముంబయి- ఆర్సీబీ మ్యాచ్‌తో ఈ ఎడిషన్ డబ్ల్యూపీఎల్ షురూ అయ్యింది. ఈ మ్యాచ్‌లో ముంబయి తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఇందులో హర్మన్ దూకుడుగా ఆడే క్రమంలో 20 పరుగులకు పెవిలియన్ చేరింది. అయితే అంతకంటే ముందే 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ ఘనత అందుకుంది. దీంతో హర్మన్ (871 పరుగులు) డబ్ల్యూపీఎల్‌లో అత్యధిక పరుగుల సాధించిన భారత క్రికెటర్‌గా నిలిచింది. ఆమె తర్వాత దిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ షఫాలీ వర్మ (865 పరుగులు) రెండో స్థానంలో కొనసాగుతోంది.కాగా, 2023లో డబ్ల్యూపీఎల్ ప్రారంభమైంది. ఇందులో హర్మన్ ఇప్పటిదాకా 28 మ్యాచ్‌ల్లో 39.59 సగటుతో 871 పరుగులు చేసింది. ఇందులో 8 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్‌గా ఉంది. అటు షఫాలీ వర్మ 27 మ్యాచ్‌ల్లో 36 సగటుతో 865 పరుగులు చేసింది. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఓవరాల్‌గా ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన లిస్ట్‌లో నాట్ సీవర్ టాప్‌లో ఉంది. ఆమె 30 మ్యాచ్‌ల్లో 1031 పరుగులు చేసింది. అలాగే ఈ టోర్నీలో ఇప్పటిదాకా 1000 రన్స్ మార్క్ అందుకున్న ఏకైక క్రికెటర్ కూడా నాట్ సీవరే. ఇదే మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ లారెన్ బెల్ కూడా అరుదైన ఘనత సాధించింది. బుల్లెట్‌లాంటి బంతులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడంలో సక్సెస్ అయ్యింది. ఆమె నాలుగు ఓవర్ల స్పెల్‌లో 3.50 ఎకనామీతో 14 పరుగులే ఇచ్చి 1 వికెట్ తీసుకుంది. ఇందులో ఒక మెయిడెన్ కూడా ఉండడం విశేషం. అలాగే తన స్పెల్‌లో ఏకంగా 19 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది.ఈ క్రమంలోనే లారెల్ అద్భుత ఘతన అందుకుంది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక డాట్ బాల్స్ వేసిన రెండో బౌలర్‌గా నిలిచింది. అయితే ఈ రికార్డు షబ్నిమ్ ఇస్మాయిల్ పేరిట ఉంది. ముంబయి ఇండియన్స్ తరపున ఇస్మాయిల్ సింగిల్ ఇన్నింగ్స్‌లో 20 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది. ఇక మ్యాచ్‌విషయానికొస్తే, ఆర్సీబీ ఉత్కంఠ విజయం అందుకుంది. 155 పరుగుల లక్ష్యన్ని ఆర్సీబీ 7 వికెట్ల నష్టానికి ఓవర్లన్నీ (20) ఆడి అందుకుంది. ముఖ్యంగా ఆఖరి ఓవర్లో 18 పరుగులు చేయాల్సిన దశలో నదైన్ డి క్లెర్క్ (63లి పరుగులు) అద్భుతంగా పోరాడింది. తొలి రెండు బంతులు డాట్ ఆడినా, ఆ తర్వాత నాలుగు బంతులకు వరుసగా 6,4,6,4 బాది ఆర్సీబీకి అద్భుతమైన విజయం అందించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లలో 154-6 స్కోర్ చేసింది. సజీవన్ సజన (45 పరుగులు, 25 బంతుల్లో), నికొలే కేరీ (40 పరుగులు) రాణించారు.

## ఇండియాలో బంగ్లాదేశ్ ఆడాల్సిందే




వచ్చే నెలలో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే బంగ్లాదేశ్ మాత్రం తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని పట్టుబడుతోంది. ఈ వివాదం వెనుక అసలు కథ ఐపీఎల్ వేలంతో మొదలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసిన బంగ్లా ఫాస్ట్ బౌలర్ మ-ుస్తాఫిజుర్ రెహమాన్‌ను వదిలేయాలని బీసీసీఐ ఆదేశించింది. పొరుగు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, మైనారిటీలపై దాడుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు.ముస్తాఫిజుర్‌ను పంపేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్, తమ ఆటగాళ్లకు భారత్‌లో రక్షణ ఉండదని ఆరోపిస్తూ ఐసీసీకి రెండు లేఖలు రాసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకలోని కొలంబోకు మార్చాలని కోరింది. అయితే బెంగళూరులో జరిగిన ఒక సమావేశం తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ అభ్యర్థనలో పస లేదని తేల్చి చెప్పారు. ఐసీసీ కూడా బంగ్లాదేశ్‌కు స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. భారత్‌లో భద్రతా పరమైన ముప్పు ఏమీ లేదని, షెడ్యూల్ ప్రకారం కోల్‌కతా, ముంబైలలో ఆడాల్సిందేనని స్పష్టం చేసింది.బంగ్లాదేశ్ జట్టు కోల్‌కతాలో మూడు, ముంబైలో ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఒకవేళ భద్రత కారణాలు చెబుతూ భారత్‌కు రాకపోతే, ఆ మ్యాచ్ పాయింట్లను ప్రత్యర్థి జట్లకు కేటాయిస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు సమాచారం. పాకిస్థాన్ కోసం అమలు చేసిన హైబ్రిడ్ మోడల్ తమకు కూడా వర్తింపజేయాలని బంగ్లాదేశ్ కోరినప్పటికీ, ఐసీసీ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. బీసీసీఐ ఇప్పటికే క్రీడాకారులకు అత్యున్నత స్థాయి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చింది.బంగ్లాదేశ్ క్రీడా శాఖ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. దేశ గౌరవాన్ని పణంగా పెట్టి భారత్‌లో ఆడబోమని ఆయన ప్రకటించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలను కూడా నిషేధించారు. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఐసీసీ అధ్యక్షుడు జై షా నేతృత్వంలో ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో చూడాలి. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ మొదలుకానుండటంతో, బంగ్లాదేశ్ తన తుది నిర్ణయాన్ని ఈ వారంలోనే ప్రకటించే అవకాశం ఉంది.

# నేటినుండి భారత్ న్యూజిలాండ్
# వన్డే సిరీస్





టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు, భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్‌తో స్వదేశంలో తమ సన్నద్ధతను పరీక్షించుకోనుంది. రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది, ఆ తర్వాత మ్యాచ్‌లు ఉంటాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు ఉండటంతో ఈ సిరీస్ ప్రత్యేకంగా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించిన తర్వాత, ఈ స్టార్ ఆటగాళ్లు అంతర్జాతీయ వేదికపై కూడా తమ సత్తా చాటుతారని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి.భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి. మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ అరగంట ముందు అంటే మధ్యాహ్నం 1:00 గంటలకు వేస్తారు.భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే తొలి వన్డే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేస్తారు. అభిమానులు స్టార్ స్పోర్ట్స్ 1 ఛానెల్‌లో ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడవచ్చు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన ఇటీవలి వన్డే మ్యాచ్‌ల గురించి మాట్లాడితే, టీమ్ ఇండియాదే పైచేయిగా ఉంది. గత ఐదు వన్డే మ్యాచ్‌లలో భారత్ అన్ని మ్యాచ్‌లను గెలిచింది, కొన్ని విజయాలు కూడా పెద్ద తేడాతో నమోదయ్యాయి. ఇది భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని ఖచ్చితంగా పెంచుతుంది.

### రెండు జట్ల స్క్వాడ్‌లు

భారత్ జట్టు ఇదే - శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శ్రేయస్ అయ్యర్ (వైస్-కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, నితీష్ కుమార్ రెడ్డి, రిషబ్ పంత్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కెఎల్ రాహుల్, రోహిత్ శర్మ, వాషింగ్టన్ సుందర్.

న్యూజిలాండ్ టీం- మైఖేల్ బ్రాస్‌వెల్ (కెప్టెన్), ఆదిత్య అశోక్, జోష్ క్లార్క్సన్, డెవాన్ కాన్వే, జాక్ ఫౌల్క్స్, మిచెల్ హే, నిక్ కెల్లీ, డారిల్ మిచెల్, హెన్రీ నికోల్స్, జేడెన్ లెనోక్స్, గ్లెన్ ఫిలిప్స్, మైఖేల్ రే, విల్ యంగ్, కైల్ జేమీసన్, క్రిస్టియన్ క్లార్క్.

## కీలక రికార్డ్స్‌పై హిట్‌మ్యాన్ కన్ను



2025 ఏడాదిని ఘనంగా ముగించిన టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కొత్త సంవత్సరంలో బరిలో దిగేందుకు రెడీ అయ్యాడు. మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో హిట్‌మ్యాన్ ఆడనున్నాడు. జనవరి 11న వడోదర వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ తాజాగా వడోదరకు చేరుకున్నాడు. అయితే కొత్త ఏడాదిలో హిట్?మ్యాన్ పలు రికార్డులు అందుకునే ఛాన్స్ ఉంది. అందులో ఒకట్రెండు ఘనతలు ఈ సిరీస్?లోనే సాధించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ ఇప్పటిదాకా 279 వన్డే మ్యాచ్?ల్లో 49.21 సగటుతో 11516 పరుగులు చేశాడు. మరో 484 రన్స్ చేస్తే వన్డేల్లో 12వేల పరుగుల క్లబ్‌లో చేరతాడు. దీంతో ఈ మైలురాయి అందుకున్న భారత మూడో క్రికెటర్‌గా రోహిత్ అరుదైన ఘనత ఖాతాలో వేసుకుంటాడు. భారత్ నుంచి ఇప్పటిదాకా దిగ్గజం సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ ఇద్దరే వన్డేల్లో ఈ మార్క్ అందుకున్నారు. ఓవరాల్‌గా ఏడో బ్యాటర్‌గా నిలుస్తాడు.అలాగే మరో 224 పరుగులు చేస్తే, పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజమామ్ ఉల్ హక్ (11739 పరుగులు)ను అధిగమిస్తాడు. ఇంకో 63 పరుగులు చేస్తే సౌతాఫ్రికా దిగ్గజం జాక్ కలీస్ (11579 పరుగులు) ను దాటేస్తాడు. ఈ ఇద్దరినీ ఇదే సిరీస్?లో దాటేసే అవకాశం ఉంది.ఇంటర్నేషనల్ వన్డే కెరీర్‌లో హిట్‌మ్యాన్ ఇప్పటిదాకా 96సార్లు 50ం స్కోర్లు నమోదు చేశాడు. ఇందులో 33 సెంచరీలు, 61 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే మరో ఆరు 50ం స్కోర్లు నమోదు చేస్తే, వన్డే కెరీర్‌లో 100సార్లు 50ం స్కోర్లు చేసిన బ్యాటర్‌గా అరుదైన రికార్డు సాధిస్తాడు.వన్డే కెరీర్‌లో రోహిత్ శర్మ ఇప్పటిదాకా 355 సిక్స్?లు బాదాడు. ప్రస్తుతం వన్డేల్లో అత్యధిక సిక్స్?లు బాదిన బ్యాటర్‌గా రోహిత్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే మరో 45 సిక్స్?లు బాదితే వన్డేల్లో 400 సిక్స్‌ల మార్క్ అందుకున్న తొలి క్రికెటర్?గా నిలుస్తాడు. 18ఏళ్ల సుదీర్ఘ ఇంటర్నేషనల్ కెరీర్‌లో రోహిత్ ఇప్పటిదాకా మూడు ఫార్మాట్లలో కలిపి 50 శతకాలు నమోదు చేశాడు. మరో ఈ లిస్ట్‌లో పదో స్థానంలో ఉన్నాడు. క్రికెట్‌లో దిగ్గజాలు బ్రియన్ లారా (53), మహేల జయవర్దనే (54), హషీమ్ ఆమ్లా (55)కు మరో 5 సెంచరీల దూరంలో ఉన్నాడు. ఈ ఏడాది ఇంకో 6 శతకాలు బాదితే వీళ్లను అధిగమించి ఏడో స్థానానికి దూసుకెళ్లే ఛాన్స్ ఉంది.

## గుజరాత్ జెయింట్స్ శుభారంభం



2026 మహిళల ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జెయింట్స్ శుభారంభం చేసింది. ఈ లీగ్?లో భాగంగా శనివారం నవీ ముంబయి వేదికగా యూపీ వారియర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 10 పరుగుల తేడాతో నెగ్గింది. 208 భారీ ఛేదనలో యూపీ ఓవర్లన్నీ ఆడి 8 వికెట్లకు 197 పరుగులకే పరిమితమైంది. లిచీఫీల్డ్ (78 పరుగులు) పోరాడింది. చివర్లో ఆశ శోభన (27 పరుగులు) మెరుపులు మెరిపించిన ఫలితం లేదు. గుజరాత్ బౌలర్లలో రేణుకా సింగ్ ఠాకూర్, సోఫీ డివైన్, వేర్?హమ్ తలో 2, గార్డ్?నర్, గైక్వాడ్ చెరో 1 వికెట్ పడగొట్టారు.తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. గుజరాత్ జెయింట్స్ బ్యాటర్లు ఆరంభం నుంచే యూపీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. గుజరాత్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ కేవలం 41 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 65 పరుగులు చేసి జట్టును ముందుండి నడిపించారు. అనుష్క శర్మ అరంగేట్రం మ్యాచ్‌లోనే 30 బంతుల్లో 7 ఫోర్లతో 44 పరుగులు చేసి ఆశ్చర్యపరిచారు. సోఫీ డివైన్ మెరుపు ఆరంభాన్నిస్తూ 20 బంతుల్లోనే 38 పరుగులు జోడించారు. చివరిలో జార్జియా వేర్‌హామ్ (27), భారతి ఫుల్‌మాలీ (14) వేగంగా ఆడటంతో గుజరాత్ 200 పరుగుల మార్కును దాటింది. యూపీ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్ 2.. శికా పాండే, డాటిన్ చెరో వికెట్ తీశారు.భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూపీ వారియ-ర్స్‌కు ఓపెనర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆశలు రేకెత్తించారు. లిచ్‌ఫీల్డ్ కేవలం 40 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లతో 78 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. కెప్టెన్ మెగ్ లానింగ్ (30), శ్వేతా షెరావత్, ఆశా శోభన రాణించినప్పటికీ.. గుజరాత్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌తో లక్ష్యనికి 11 పరుగుల దూరంలో నిలిచిపోయారు. గుజరాత్ బౌలర్లలో జార్జియా వేర్‌హామ్, సోఫీ డివైన్, రేణుకా సింగ్ ఠాకూర్ తలో రెండు వికెట్లు తీశారు.

## అనుష్క శర్మ విధ్వంసం..



మహిళా క్రికెట్ ప్రపంచంలో ఒక కొత్త స్టార్ ఉదయించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండో మ్యాచ్‌లో యూపీ వారియ-ర్స్‌తో జరిగిన పోరులో గుజరాత్ జెయింట్స్ యువ సంచలనం అనుష్క శర్మ తన బ్యాట్‌తో గర్జించింది. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెదురు లేకుండా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ 22 ఏళ్ల కుట్టి, స్టేడియాన్ని హోరెత్తించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూపీ వారియర్స్ నిర్ణయం తప్పని నిరూపిస్తూ, గుజరాత్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ముఖ్యంగా అనుష్క శర్మ ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ ఆల్‌రౌండర్, మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి గ్రౌండ్ నలుమూలలా షాట్లు ఆడింది. కేవలం 30 బంతుల్లోనే 44 పరుగులు సాధించి డెబ్యూ మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకుంది. ఇందులో ఏకంగా 7 ఫోర్లు ఉన్నాయి. ఆమె స్ట్రైక్ రేట్ 146.66గా ఉండటం విశేషం. స్టార్ ప్లేయర్ యాష్ గార్డ్‌నర్‌తో కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, గుజరాత్ జట్టు స్కోరును 200 దాటించడంలో కీలక పాత్ర పోషించింది. అనుష్క మెరుపు ఇన్నింగ్స్ పుణ్యమా అని గుజరాత్ జెయింట్స్ నిర్ణీత ఓవర్లలో 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. మెగా వేలంలో అనుష్క శర్మ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. చివరికి 45 లక్షల రూపాయలకు గుజరాత్ జెయింట్స్ ఆమెను సొంతం చేసుకుంది. తన బేస్ ప్రైస్ కంటే 4.5 రెట్లు ఎక్కువ ధర పలికిన అనుష్క, తనపై యాజమాన్యం పెట్టుకున్న నమ్మకాన్ని మొదటి మ్యాచ్‌లోనే నిలబెట్టుకుంది. అండర్-19 లెవల్ నుంచే తన ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈమె, ఇప్పుడు పెద్దల లీగ్‌లోనూ తన సత్తా చాటుతోంది. అనుష్క శర్మ కేవలం డబ్ల్యూపీఎల్‌లో మాత్రమే కాదు.. దేశవాళీ క్రికెట్‌లోనూ అదరగొడుతోంది. ఇటీవల జరిగిన సీనియర్ మహిళల ఇంటర్ జోనల్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరపున ఆడి 155 పరుగులు చేయడమే కాకుండా 7 వికెట్లు కూడా పడగొట్టింది. అలాగే సీనియర్ టీ20 ట్రోఫీలో మధ్యప్రదేశ్ తరపున 207 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిలో పడింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించగల సామర్థ్యం ఉండటంతో ఆమె భారత మహిళా జట్టులోనూ త్వరలోనే చోటు దక్కించుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# ప్రజల జేబులు కొల్లగొట్టిన రాజాసాబ్

## తొలిరోజే 112 కోట్లు వసూళ్లు




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ. 100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాలలో రూ. 18 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36 కోట్లు రాబట్టినట్లు సమాచారం.





## చీరకట్టులో సమంత సోయగాలు..

సమంత.. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా భారీ పాపులారిటీ అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఇటీవల రెండవ వివాహం చేసుకొని కొత్త జీవితాన్ని మొదలుపెట్టింది. గత ఏడాది డిసెంబర్ 1న ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో ఈషా యోగ ఫౌండేషన్ సమీపంలో ఉన్న లింగ భైరవి సన్నిధిలో ఏడు అడుగులు వేసింది. వివాహం అనంతరం సినిమాలపై ఫోటోస్ పెట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే ఈమె తెలుగులో నటిస్తున్న చిత్రం మా ఇంటి బంగారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై సహ నిర్మాతగా వ్యవహరిస్తూ ఉండగా.. ఈ చిత్రానికి సమంత భర్త రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సమంతతో ఇదివరకే ఓ బేబీ సినిమా చేసిన డైరెక్టర్ నందిని రెడ్డి మరోసారి మా ఇంటి బంగారం అనే సినిమాకు దర్శకత్వం వహిస్తోంది. ఇక భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాకు సంబంధించి జనవరి 9వ తేదీన ఈ సినిమా నుంచి టీజర్ ట్రైలర్ ను విడుదల చేశారు. ఇందులో సమంత ఒకవైపు కోడలిగా అత్తవారి మెప్పు పొందడానికి ప్రయత్నం చేస్తూనే.. మరొకవైపు యాక్షన్ పర్ఫామెన్స్ తో ఆకట్టుకుంది. ఈ టీజర్ ట్రైలర్ లాంచ్ లో భాగంగా థియేటర్లో సందడి చేసిన ఈమె తాజాగా అందుకు సంబంధించిన ఫోటోలను ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. తెలుపు రంగు చీరకు గులాబీ వర్ణం కలిగిన బ్లౌజ్ ధరించి తన అందంతో మరింత ఆకట్టుకుంది. సింపుల్ జువెలరీతో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసిన ఈమె మరింత సింపుల్గా అభిమానుల హృదయాలను దోచుకుంది. సమంతాను చాలా రోజుల తర్వాత ఇలా సంతోషంగా ఉండడం చూసి మనసుకు హాయిగా ఉంది అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఏది ఏమైనా సమంత మోములో స్వచ్ఛత అభిమానులనే కాదు నెటిజన్లను కూడా ఆకర్షిస్తోంది.ప్రస్తుతం సమంత షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

## 12 వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు

### టిక్కెట్లు ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉ ంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.



## అందమైన ఆషికా రంగనాథ్ అంత బోల్డ్ గానా?

దక్షిణాది హీరోయిన్లు అంటే బోల్డ్ పాత్రలకు అంత ఈజీగా కన్విన్స్ అవ్వరు. వీలైనంతవరకూ ఆ తరహా పాత్రలకు దూరంగా ఉండటానికే ప్రయత్నిస్తారు. దర్శకుడు తప్పదని పట్టుబడితే తప్ప అంగీకరించారు. అదీ పరిమితులకు లోబడే పని చేస్తామంటారు. అతిగా డిమాండ్ చేస్తే ప్రాజెక్ట్ ను వదులుకోవడానికి వెనుకాడరు. ప్రత్యేకించి కన్నడ భామల్ని కన్విన్స్ చేయడం అంతకన్నా సులభం కాదు. కానీ ఓ నటి ఏరి కోరి మరి బోల్డ్ పాత్రను ఎంచుకుంది. పద్ధతిగా చీర కట్టుకుని తెలుగు ఆడపడుచులా కనిపించే పాత్ర కావాలా? చిట్టిపొట్టి దుస్తుల్లో కుర్రాళ్లను కవ్వించే రోల్ కావాలా? అంటే చీర పాత్రలో ఏమంటుంది? రోటీనిటీ తప్ప కురచ దుస్తుల్లో అయితే వందశాతం న్యాయం చేస్తానంటూ ముందుకొచ్చిందో నటి. ఇంతకీ ఎవరా చిచ్చర పిడుగు అనుకుంటున్నారా? ఆమె ఎవరో కాదు బ్యూటీఫుల్ కన్నడ బ్యూటీ ఆషికా రంగనాథ్. నాగార్జున హీరోగా నటించిన 'నా సామిరంగ'లో జోడీగా మెప్పించిన అమ్మడికి ఆ తర్వాత హిట్ పడని సంగతి తెలిసిందే. చేసిన సినిమాలేవి కలిసి రాలేదు. ఈ క్రమంలో మాస్ రాజా రవితేజ హీరోగా కిషోర్ తిరుమల తెరకెక్కించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' లో ఛాన్స్ అందుకుంది. ఇందులో ఇద్దరు హీరోయిన్లు ఉండగా? ఓ హీరోయిన్గా ఆషికా రంగనాథ్ ఎంపికైంది. మరో హీరోయిన్ గా డింపుల్ హయతిని తీసుకున్నారు. ఈ కథ చెప్పడానికి వెళ్లినప్పుడు దర్శకుడు హీరో ప్రియురాలి పాత్ర బోల్డ్ గా ఉంటుంది? మరో పాత్ర అదే హీరోకు భార్యగా నటించాలి. రెండిటిలో ఏ పాత్ర తీసుకుంటారు? మీ ఇష్టంపైనే ఆధారపడి ఉందని ఛాన్స్ ఆషికా చేతుల్లోనే పెట్టాడు. అందుకు ఆషికా రంగన్నాద్ గత సినిమాల్లో చీర కట్టుకుని పద్ధతిగా భార్యామణి పాత్రలు పోషించానని చెప్పి ఆ బోల్డ్ రోల్ లో నటిస్తానని ఓపెన్ గా చెప్పేసింది. సినిమాలో మానస శెట్టి అనే పాత్రలో కనిపించనుంది. స్పెయిన్ లో ఉన్న ఓ పెద్ద స్పిరిట్ కంపెనీ ఎండీ తను. స్ట్రాంగ్ బోల్డ్ గర్ల్ గా ఉంటుందా రోల్. ఈ తరం మోడ్రన్ గాళ్ల గా కనిపిస్తానంది. కెరీర్ లోనే ఇంత బోల్డ్ పాత్ర ఇప్పటి వరకూ పోషించలేదని తెలిపింది. ఈ సినిమా తన తర్వాత కొత్త ఇమేజ్ ఏర్పడుతుందని ఆషికా ధీమా వ్యక్తం చేసింది. మరో అమ్మాయికి భర్తగా ఉన్న వ్యక్తి జీవితంలోకి తానెళ్లిన తర్వాత జరిగిన పరిణామాలు ఏంటి? అన్నది ఓ పాయింట్ గా హైలైట్ అవుతుందని తెలిపింది. కిషోర్ తిరుమల క్లాసిక్ డైరెక్టర్ అయినా? సీన్ డిమాండ్ చేసిందంటే రాజీ పడే దర్శకుడు కాదు. బోల్డ్ సన్నివేశాన్ని రక్తికట్టించడంలోనూ అంతే సమర్దుడు. మరి కన్నడ బ్యూటిని ఏ రేంజ్ లో ఆవిష్కరిస్తున్నాడో చూడాలి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# సంక్రాంతి శుభక్రాంతి



సూర్యుడు ఒక రాశి నుంచి మరొక రాశికి మారడాన్ని 'సంక్రమణం' అంటారు. అలా మకర రాశిలో ప్రవేశించే శుభ సందర్భం... మకర సంక్రమణం. ఆ రోజు నుంచే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభంఅవుతుంది. సంక్రాంతి అనే పదంలో 'సం' అంటే శుభం, 'క్రాంతి' అంటే పరివర్తన లేదా విప్లవం. 'సంక్రాంతి' అంటే శుభ పరివర్తన కలిగే రోజు.

సకల జీవరాశికి ప్రాణాధారం సూర్యుడు. ఆయన అనుగ్రహం లేకపోతే ప్రాణికోటికి మనుగడ లేదు. కాబట్టి ఆయనకు నిరంతరం మనం కృతజ్ఞతలు తెలుపుకొంటూ ఉండాలి. మకర సంక్రాంతి రోజున... అప్పటివరకూ దక్షిణంవైపు ప్రయాణించిన సూర్యుడు తన దిశను మార్చుకొని ఉత్తరంవైపు సంచారం ఆరంభిస్తాడు. సూర్యుడి గమనం మారడం వల్ల వాతావరణంలో మార్పులు సంభవిస్తాయి. సూర్యుడు నిరంతరం జ్వలిస్తూ సమస్త విశ్వానికి మేలు చేకూరుస్తాడు. అందరికీ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాడు. ఇదంతా చేసేది తానే అనుకోకుండానే... దీన్నంతటినీ ఆయన నిర్వహిస్తాడు. ఈ గుణాలను మనలో పెంపొందించుకుంటే అహంకారానికి తావు ఉండదు.

### సమతుల్యత కావాలి...

మకర సంక్రాంతి విశిష్టమైన పండుగ. పండిన పంటలు ఇంటికి చేరే సమయంలో... నిర్వహించుకొనే వేడుక. మనకు ఆహారాన్ని ప్రసాదించే నేల తల్లికి కృతజ్ఞతలు తెలుపుకొనే సందర్భం. మిగిలిన పండుగలన్నిటినీ మనం చంద్రుడి గమనం ఆధారంగా... చాంద్రమాన పద్ధతిలో జరుపుకొంటాం. కానీ సంక్రాంతి సూర్య గమనం ఆధారంగా, సౌరమానం ప్రకారం జరుపుకొనే పండుగ. సూర్య చంద్రుల గమన ప్రభావం మనమీద బాహ్యపరంగానే కాదు... మన అంతర్గత సూక్ష్మ శరీర వ్యవస్థ మీద కూడా ఉంటుంది. మనలో ఎడమవైపు ఇడానాడి అంటే చంద్రనాడి, కుడివైపు పింగళనాడి అంటే సూర్యనాడి ఉంటాయి. సూర్యనాడి క్రియా శక్తిని, చంద్రనాడి ఇచ్ఛాశక్తిని సూచిస్తాయి. మనం మన శక్తికి మించిన పని చేసినప్పుడు లేదా అతిగా ఆలోచిస్తున్నప్పుడు... కుడిపార్శ్వం మీద... అంటే సూర్యనాడి మీద భారం పడుతుంది. అలాగని ఏ పనీ చేయాలనే కోరిక లేకుండా, ఎప్పుడూ సోమరితనంతో ఉండేవారిలో ఎడమ పార్శ్వానికి అంటే చంద్రనాడికి సమస్యలు వస్తాయి. ధ్యానం ద్వారా సూర్యనాడిని, చంద్రనాడిని సమతుల్య స్థితిలో ఉంచుకోవాలి. ఇది సహజయోగ ధ్యానం ద్వారా సాధ్యమవుతుంది.

### ఆప్యాయతను పంచే సంకేతం

మన దేశంలోని పలు రాష్ట్రాల్లో, ప్రత్యేకించి పల్లె ప్రాంతాల్లో సంక్రాంతిని ప్రధానమైన పండుగగా ఘనంగా నిర్వహిస్తారు.



మొదటిరోజున భోగి, రెండోరోజున మకర సంక్రాంతి, మూడో రోజున కనుమ పండుగలను జరుపుకొంటారు. ఏడాదంతా కష్టపడి పండించిన ధాన్యం సంక్రాంతి సమయానికి పొలాల నుంచి ఇళ్ళకు చేరుకుంటుంది. ధాన్య లక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి గుమ్మాలను మామిడి తోరణాలతో, పూల దండలతో అలంకరిస్తారు. వాకిళ్ళలో అందమైన రంగవల్లులు దిద్దుతారు. ఆ ముగ్గులలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను పెడతారు. కొత్త బియ్యంతో పొంగలి చేసి, నైవేద్యాలు పెడతారు. అందుకే ఈ పండుగను 'పొంగల్' అని కూడా పిలుస్తారు. సంక్రాంతి పండుగ రోజున చాలా రాష్ట్రాల్లో నువ్వులు, బెల్లంతో పిండి వంటలు చేస్తారు. ఇది ఎంతో శాస్త్రీయమైన సంప్రదాయం. సూర్యరశ్మిలోని అతి ఉష్ణం కోపాన్ని పెంచుతుంది, దానివల్ల మాటల్లో కరుకుదనం ఏర్పడుతుంది. కాబట్టి తియ్యని బెల్లాన్ని నువ్వులతో కలిపి ఇతరులకు పంచడం వల్ల ఆత్మీయత పెరిగి, మాటల్లో మాధుర్యం వెల్లివిరుస్తుందని పెద్దలు చెప్పారు. అంటే ఇతరులకు ఆప్యాయతను పంచే ఒక సంకేతం ఇది. జానపద కళా సంప్రదాయాలైన గంగిరెద్దుల ఆట, హరిదాసుల కీర్తనలు లాంటివి ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయి. కనుమ రైతులకు అత్యంత ప్రీతిపాత్రమైనది. కృషి వ్యవస్థకు మూలాధారమైన పశువులకు కృతజ్ఞతతో పూజలు చేయడం ఆనవాయితీ. మన శరీరం పంచభూతాలతో నిర్మితమైనది కాబట్టి... సహజయోగ సాధన ద్వారా మనం సమతుల్య స్థితిలో ఉంటూ, ప్రకృతితో మమేకం కావాలి. ప్రకృతి ధర్మాలను అనుసరించాలి. మనలో ఆధ్యాత్మికతను అభివృద్ధి చేసుకోవాలి.

# సంక్రాంతి రుచులు



సంక్రాంతి పండక్కి మనం అరిసెలు, సకినాలు, నువ్వుల ఉండలు లాంటి ఎన్నో రకాల పిండి వంటలు చేసుకుంటూ ఉంటాం. మనలాగే ఇతర రాష్ట్రాలవారు కూడా ప్రత్యేకమైన సంప్రదాయ వంటలు చేస్తుంటారు. వాటిలో కొన్ని మీకోసం...

### దాల్ బాఫ్లా (మధ్యప్రదేశ్)

**కావాల్సిన పదార్థాలు**

కంది పప్పు- ముప్పావు కప్పు, పసుపు- ఒక చెంచా, ఉప్పు- తగినంత, సన్నగా తరిగిన టమాటా ముక్కలు- అర కప్పు, గోధుమ పిండి - ఒకటిన్నర కప్పులు, బొంబాయి రవ్వ- అర కప్పు, బేకింగ్ సోడా- అర చెంచా, చక్కెర- అర చెంచా, పెరుగు- అర కప్పు, నెయ్యి- పది చెంచాలు, జీలకర్ర- రెండు చెంచాలు, వాము- ఒక చెంచా, ఇంగువ- పావు చెంచా, అల్లం తరుగు- ఒక చెంచా, వెల్లుల్లి తరుగు- ఒక చెంచా, పచ్చి మిర్చి- రెండు, కారం- అర చెంచా, నిమ్మ రసం- ఒక చెంచా, కొత్తిమీర- కొద్దిగా

### తయారీ విధానం

ఒక గిన్నెలో కంది పప్పును తీసుకుని శుభ్రంగా కడిగి నిండా నీళ్లు పోసి పావుగంటసేపు నానబెట్టాలి. స్టవ్ మీద కుక్కర్ పెట్టి అందులో నానిన కందిపప్పు, అర చెంచా పసుపు, తగినంత ఉప్పు, టమాటా ముక్కలు వేసి మూడు కప్పుల నీళ్లు పోసి మూతపెట్టాలి. అయిదు విజిల్స్ వచ్చేవరకు ఉడికించి స్టవ్ మీద నుంచి దించాలి. ఆవిరి మొత్తం పోయాక మూత తీసి పప్పును గరిటెతో మెత్తగా మెదపాలి. స్టవ్ మీద చిన్న గిన్నెపెట్టి మూడు చెంచాల నెయ్యి వేసి కరిగించాలి. అందులో ఒక చెంచా జీలకర్ర, ఇంగువ, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు, చిటికెడు పసుపు, కారం వేసి.. ఈ పోపు మిశ్రమాన్ని పప్పులో కలపాలి. చివరగా నిమ్మరసం, కొత్తిమీర తరుగు కూడా వేసి కలిపి మూతపెట్టి ఉంచాలి. వెడల్పాటి గిన్నెలో గోధుమ పిండి, బొంబాయి రవ్వ, తగినంత ఉప్పు, బేకింగ్ సోడా, చక్కెర, పెరుగు వేసి చెంచాతో బాగా కలపాలి. స్టవ్ మీద గిన్నె పెట్టి రెండు చెంచాల నెయ్యి వేసి కరిగించాలి. అందులో ఒక చెంచా జీలకర్ర, అర చెంచా పసుపు, వాము వేసి అవి వేగిన తరువాత గోధుమపిండి మిశ్రమంలో పోసి బాగా కలపాలి. ఆపైన పిండిలో కొద్దికొద్దిగా నీళ్లు చల్లుకుంటూ ముద్దలా కలపాలి. దీనిపైన తడిగుడ్డ కప్పి పావుగంటసేపు నాననివ్వాలి. తరువాత పిండిని చిన్న ముద్దలుగా చేసి మధ్యలో నొక్కి బిళ్లల మాదిరి చేయాలి. స్టవ్ మీద పెద్ద గిన్నె పెట్టి సగానికిపైగా నీళ్లు పోసి మరిగించి ఆపైన పిండి బిళ్లలు వేసి పావుగంటసేపు ఉడికించాలి. బిళ్లలు పైకి తేలిన తరువాత వాటిని పళ్ళెంలోకి తీయాలి. స్టవ్ మీద పాన్ పెట్టి మూడు చెంచాల నెయ్యి వేసి కరిగించాలి. తరువాత ఉడికించిన పిండి బిళ్లలు పరిచి పైన మూత పెట్టాలి. వీటిని చిన్న మంట మీద రెండువైపులా ఎర్రగా వేయించి పళ్లెంలోకి తీయాలి. ఇలా తయారుచేసిన బాఫ్లాలను నెయ్యి, పప్పుతో వేడి వేడిగా సర్వ్ చేయాలి.

### ఆటెకి పిన్ని (పంజాబ్)

**చీకావాల్సిన పదార్థాలు**

బాదాం- 50 గ్రా, జీడిపప్పు- 50 గ్రా, వాల్‌నట్స్- 50 గ్రా, కిస్‌మిస్‌లు- 50 గ్రా, గోధుమ పిండి- 300 గ్రా, నెయ్యి- 200 గ్రా, గోంద్- 100 గ్రా, కర్బూజ గింజలు- 50 గ్రా, శొంఠి- 10 గ్రా, యాలకుల పొడి- 5 గ్రా, చక్కెర పొడి- 200 గ్రా

### తయారీ విధానం

గోంద్ పలుకులను మిక్సీలో వేసి మెత్తని పొడిలా చేయాలి. బ్లెండర్‌లో బాదాం, జీడిపప్పు, వాల్‌నట్స్, కిస్‌మిస్‌లు వేసి కచ్చాపచ్చాగా బ్లెండ్ చేయాలి. స్టవ్ మీద వెడల్పాటి గిన్నె పెట్టి అందులో నెయ్యి, గోధుమ పిండి వేసి బాగా కలుపుతూ చిన్న మంట మీద దోరగా వేయించాలి.

తరువాత గోంద్ పొడి, కర్బూజ గింజలు వేసి కలపాలి. ఆపైన డ్రై ఫ్రూట్స్ పొడి, శొంఠి పొడి, యాలకుల పొడి వేసి కలిపి అయిదు నిమిషాలు వేయించి స్టవ్ మీద నుంచి దించాలి. ఈ మిశ్రమం చల్లారిన తరువాత అందులో చక్కెర పొడి వేసి కలిపి లడ్డూలు చుట్టాలి. ఇలా తయారుచేసిన ఆటె కి పిన్ని పది రోజుల వరకు నిల్వ ఉంటుంది.

### గిలా పిఠా (అసోం)

**కావాల్సిన పదార్థాలు**

బియ్యప్పిండి- ఒక కప్పు, బెల్లం తురుం- ముప్పావు కప్పు, మంచినీళ్లు- పావు కప్పు, బేకింగ్ సోడా- చిటికెడు, యాలకులు- మూడు, నెయ్యి- ఒక చెంచా, నూనె- డీప్ ఫ్రైకి తగినంత

### తయారీ విధానం

స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి బెల్లం తురుం వేసి మంచినీళ్లు పోసి కరిగించాలి. బెల్లం కరిగిన తరువాత బేకింగ్ సోడా వేసి కలిపి మరో వెడల్పాటి గిన్నెలోకి వడబోయాలి. అందులో యాలకుల పొడి, నెయ్యి, బియ్యప్పిండి వేసి ఉండలు లేకుండా మెత్తగా కలపాలి. అరచేతికి కొద్దిగా నూనె రాసుకుని కొద్ది కొద్దిగా పిండిని తీసుకుంటూ గుండ్రని బిళ్లల్లా చేయాలి. ఈ బిళ్లలను ఒక పళ్లెంలో పేర్చి అవి ఆరిపోకుండా పైన తడిగుడ్డ కప్పాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి నూనె పోసి వేడిచేయాలి. అందులో కొన్ని కొన్ని బిళ్లలు వేస్తూ చిన్న మంట మీద రెండు వైపులా దోరగా వేయించి పళ్లెంలోకి తీయాలి. ఇవి పైన కరకరలాడుతూ లోపల మెత్తగా ఉంటాయి.



# ముగ్గులు ఎందుకంటే..




ప్రాణికోటికి ప్రత్యక్షంగా కనిపిస్తూ, వెలుగును అనుగ్రహించే దైవం సూర్యుడు. ఈ సృష్టి మనుగడకు ఆయనే మూల కారకుడు. దివాకరుడికి స్వాగతం పలుకుతూ చేసుకునేదే సంక్రాంతి పండుగ. ధనుర్మాసం నుంచి సంక్రాంతి శోభ మొదలవుతుంది. దక్షిణాయనం, ఉత్తరాయణం సంధికాలం ఈ ధనుర్మాసం. రానున్న ఉత్తరాయణ పుణ్య కాలానికి ఆరంభ సూచకంగా, ప్రత్యక్ష నారాయణుడికి ఆహ్వానం పలుకుతూ ముంగిళ్లను ముగ్గులతో అలంకరించే సంప్రదాయం ఏర్పడింది. తొలి సంధ్య వేళలో లేలేత సూర్యకిరణాలు వాకిట్లో విస్తృతంగా ప్రసరిస్తాయి. ఈ సమయంలో ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యానికి అవసరమయ్యే సూర్యశక్తి లభిస్తుంది. అంతేకాదు, నడుం వంచుతూ, కూర్చుంటూ, లేస్తూ, చేతులు ఆడిస్తూ ముగ్గు పెట్టేక్రమంలో శారీరక వ్యాయామం కూడా జరుగుతుంది.

ముఖ్యంగా చలి అధికంగా ఉండే ధనుర్మాసంలో సూర్యకాంతి చాలా అవసరం. ఈ మేరకు సంక్రాంతి వేళ ముగ్గులు పెట్టే సంప్రదాయం తప్పనిసరి చేశారు మన పెద్దలు. ముంగిలిని నిర్మల ఆకాశానికి ప్రతీకగా భావిస్తారు. ముగ్గుకోసం వేసే చుక్కలను నక్షత్రాలుగా, వాటిని కలుపుతూ వేసే గీతలు ఖగోళంలో మార్పులుగా భావిస్తారు. ముగ్గు కేంద్రకాన్ని సూర్యుడికి సంకేతంగా చెబుతారు. సంక్రాంతి నాడు సూర్యభగవానుణ్ని ఆహ్వానిస్తూ రథం ముగ్గును విధిగా వేస్తారు. ఇలా ముగ్గుల వెనుక ప్రాధాన్యాన్ని తెలియజేశారు మన పెద్దలు. అంతేకాదు, వాకిట్లో పేడనీళ్లతో చల్లే కళ్లాపి క్రిమికీటకాలకు విరుగుడుగా పని చేస్తుంది. ముగ్గుపిండి కూడా అందుకు తోడ్పడుతుంది.

## నారా భువనేశ్వరికి ప్రతిష్ఠాత్మక పురస్కారం



**తిరుపతి:** భారత డెయిరీ రంగ అభివృద్ధిలో విశిష్ట సేవలకు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరికి ప్రతిష్ఠాత్మక 'అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు - 2025 (ఆంధ్రప్రదేశ్)' లభించింది. ఈ అవార్డును ఇండియన్ డెయిరీ అసోసియేషన్ (ఐడీఏ) సౌత్ జోన్ ప్రదానం చేసింది. డెయిరీ పరిశ్రమ అభివృద్ధిలో ఆమె చూపిన దూరదృష్టి గల నాయకత్వం, రైతుల సాధికారతకు చేసిన విశేష కృషి, డెయిరీ ఎకోసిస్టంపై ఆమె కలిగించిన సానుకూల ప్రభావాన్ని గుర్తిస్తూ ఈ అవార్డు అందజేశారు. ఈనెల 9న కేరళలోని కోజికోడ్‌లోని కాలికట్ ట్రేడ్ సెంటర్, డాక్టర్ వర్గీస్ కురియన్ నగర్‌లో నిర్వహించిన సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్ - 2026 ప్రారంభ సమావేశంలో ఈ అవార్డు ప్రదానం చేశారు. కేరళ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి జె. చించురాణి అవార్డును అందజేశారు. తమిళనాడు పాల ‌డెయిరీ అభివృద్ధి శాఖ మంత్రి టీ మనో తంగరాజ్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరపు అచ్చన్నాయుడు పాల్గొన్నారు. ఇండియన్ డెయిరీ అసోసియేషన్ అధ్యక్షుడు సుధీర్ కుమార్ సింగ్, ఐడీఏ సౌత్ జోన్ చైర్మన్ డాక్టర్ సతీష్ కులకర్ణి, కేరళ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (మిల్మా) చైర్మన్ కేఎస్ మణి హాజరయ్యారు. ఈ సందర్భంగా హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి మాట్లాడుతూ సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్‌లో 'అవుట్‌స్టాండింగ్ డైరీ ప్రొఫెషనల్ అవార్డు--2025' అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

## చెంగాళమ్మ ఆశీస్సులతో పీఎస్ఎల్వీ ప్రయోగానికి ఇస్రో సన్నాహాలు



**సూళ్లూరుపేట:** చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని శనివారం నాడు ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్, శాస్త్రవేత్తల బృందంతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటల 19 నిమిషాలకు జరగనున్న పీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని అమ్మవారిని ప్రార్థించా రు. ఈ ప్రయోగం 2026 సంవత్సరంలో ఇస్రో చేపట్టనున్న తొలి ప్రయోగం కావడం విశేషం. పీఎస్ఎల్వీ-సి62 రాకెట్ ద్వారా భూ పరిశీలన కోసం రూపొందించిన ఈఓఎస్--ఎన్1 ఉపగ్రహంతో పాటు వివిధ దేశాలకు చెందిన ఎనిమిది మైక్రో శాటిలైట్‌లను అంతరిక్షంలోకి పంపనున్నారు. గత ఏడాది పీఎస్ఎల్వీ ప్రయోగంలో ఎదురైన సాంకేతిక అవరోధాలను ఈసారి పూర్తిగా అధిగమించి ప్రయోగానికి సిద్ధమయ్యామని ఇస్రో చైర్మన్ వెల్లడించారు. ఈ ప్రయోగంతో భారత్ నుంచి ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన మొత్తం 442 ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించిన ఘనత ఇస్రో ఖాతాలో చేరనుంది. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ ఆదివారం అర్ధరాత్రి 12 గంటల 19 నిమిషాలకు ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, ప్రజలు ఈ ప్రయోగాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఫ్లెమింగో ఫెస్టివల్‌లో చిత్తడి నేలల పరిరక్షణకు ప్రాధాన్యం

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్.. శ్రీసిటీలో సుస్థిర పర్యాటకంపై సాంకేతిక సదస్సు**



**శ్రీసిటీ:** చిత్తడి నేలల పరిరక్షణతో పాటు సుస్థిర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. ఫ్లెమింగో ఫెస్టివల్ 2026 సందర్భంగా శనివారం శ్రీసిటీలో ఏర్పాటు చేసిన చిత్తడి నేలల పరిరక్షణ, సుస్థిర పర్యాటకంపై సాంకేతిక సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటీ ఎండీ రవి సన్నారెడ్డి, కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, పర్యాటక శాఖ ఆర్డీ రమణప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఐఐసీ జెడ్ఎం విజయ్ భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జనవరి 10, 11, 12 తేదీల్లో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పులికాట్ సరస్సు, నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రం వంటి ప్రాంతాల్లోని చిత్తడి నేలల పరిరక్షణను స్థానిక స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ఏడాది ప్రత్యేకంగా సాంకేతిక సమావేశాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. గతేడాదితో పోల్చితే ఈసారి వినోద కార్యక్రమాల కంటే సాంకేతిక అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ, పరిమిత సంఖ్యలో విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, విద్యార్థులను ఆహ్వానించామని వివరించారు. పులికాట్ సరస్సు భారతదేశంలోని అతిపెద్ద మంచినీటి సరస్సులలో ఒకటని, ఇది సమృద్ధమైన పర్యావరణ వ్యవస్థకు నిలయమని కలెక్టర్ పేర్కొన్నారు. అక్టోబర్ నుంచి మార్చి వరకు అనేక రకాల వలస పక్షులు ఇక్కడికి వస్తాయని తెలిపారు. మత్స్యకారులు చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నారని, అందువల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా సుస్థిర పర్యాటక అభివృద్ధి అవసరమన్నారు. చిత్తడి నేలల సమతుల్యతను కాపాడుతూ అభివృద్ధి జరగాలని సూచించారు. ఈ సదస్సులో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం మాట్లాడుతూ, అటవీ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అనేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. గతంలో ఫ్లెమింగో ఫెస్టివల్‌లో వినోదానికి ప్రాధాన్యం ఉండేదని, ఈసారి పక్షులు, చిత్తడి నేలలు, పర్యావరణ వ్యవస్థల పరిరక్షణనే కేంద్రబిందువుగా తీసుకుని కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. ఈ ప్రయత్నాలను ప్రపంచస్థాయి గుర్తింపుకు తీసుకెళ్లడమే లక్ష్యమని అన్నారు. శ్రీసిటీ ఎండీ రవి సన్నారెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. విద్యార్థులకు మరింత అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. భవిష్యత్తులో పరిశ్రమలు--విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో విస్తృత స్థాయిలో సెమినార్లు, సదస్సులు నిర్వహించే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 డాక్యుమెంట్ బుక్‌ను జిల్లా కలెక్టర్, కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, శ్రీసిటీ ఎండీ రవి సన్నారెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నాం

**బాధితులకు నెఫ్రాలజిస్టు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం**

**వ్యాధి బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం**

**624 మందికి మెరుగైన పౌష్టికాహారపు కిట్లను అందిస్తున్నాం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎంపీ కేశినేని శివనాథ్**



**ఏ.కొండూరు:** తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిని శాశ్వతంగా నివారించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, జనవరి మాసాంతం నాటికి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకురానున్నామని, వ్యాధిగ్రస్తులను గుర్తించి నెఫ్రాలజిస్టు సేవల ద్వారా మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు పౌష్టికాహారపు కిట్లను పంపిణి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు.

జిల్లాలో తిరువూరు నియోజకవర్గం పరిధిలోని ఎ.కొండూరు పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులకు కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టిహారం కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎ.కొండూరు మండలం, జిల్లా పరిషత్ పాఠశాలలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ ప్రారంభించి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలోని ఎ.కొండూరు పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కృష్ణా జలాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని.. జనవరి మాసాంతానికి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కృష్ణా జలాల సరఫరాకు సంబంధించి కొండపల్లి రైల్వేగేటు వద్ద ఏర్పడిన లీకేజ్ సమస్య, ఇతర ప్రాంతాల్లో మరమ్మత్తుల పనులకు రూ. 350 కోట్లు అదనపు నిధులతో పనులు శరవేగంతో జరుగుతున్నాయని.. పనులను పూర్తిచేసి జనవరి చివరినాటికి ప్రతిఇంటికీ కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నెఫ్రాలజిస్టు సేవలను మరింత విస్తృతం చేశామని.. మెరుగైన వైద్య సహాయంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యాధి లక్షణాలతో ఉన్నవారిని గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా గిరిజనుల్లో వారి ఆహారపు అలవాట్లలో మార్పులు, క్రమశిక్షణాయుత జీవనశైలిని అలవరుచుకోవాలని కోరారు. కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11 రకాలతో కూడిన పౌష్టికాహార కిట్లను ప్రతినెలా వ్యాధిగ్రస్తులకు అందించి, తద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఎ.కొండూరు పరిసర ప్రాంతంలో ప్రస్తుతం 23 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని సీరం క్రియాటిన్ 2 శాతంతో 175 మంది, 1.5 శాతంతో 81 మంది చికిత్స పొందుతున్నారని, వ్యాధిగ్రస్తులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ఎంతోకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఎ.కొండూరు పరిసర ప్రాంత ప్రజలకు త్వరలో పరిష్కార మార్గం లభించనుందన్నారు. ఇందుకోసం కృష్ణాజలాల పంపిణీకి సంబంధించిన పనులు పూర్తయ్యాయని.. ఈ మాసాంతానికి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అధికారులు కృషిచేస్తున్నార న్నారు. చిరకాల సమస్య అయిన గంపలగూడెం మండలం, కట్టలేరుపై వంతెన నిర్మాణం పనులను ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ప్రారంభించేందుకు చర్యలు తీసు కుంటున్నామని... ఇందుకు సంబంధించిన డీపీఆర్‌లు పూర్తయ్యాయన్నారు. సాగర జలాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గతంలో తమ ప్రభుత్వం చింతలపూడి పిట్టవానిపాలెం ఎత్తిపోతల పథకాలను శ్రీకారం చుట్టడం జరిగిందని.. గత ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. తిరిగి మళ్లీ పనులు పూర్తిచేసి సాగర జలాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. పట్టణంలో నవోదయ పాఠశాలను త్వరలో ప్రారంభించేందుకు కృషిచేస్తామన్నా రు. ఇబ్రహీంపట్నం నుంచి తిరువూరు వరకు జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. తిరువూరు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ. 140 కోట్లు మంజూరయ్యాయని.. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. తిరువూరు నియోజకవర్గం పరిధిలో రోడ్ల అభివృద్ధికి రూ. 32 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, పనులు పూర్తిచేయడం ద్వారా రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు కేశినేని శివనాథ్ తెలిపారు. కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 11 రకాల పౌష్టికాహారంతో కూడిన కిట్లను తయారుచేసి ప్రతినెలా సుమారు 650 మందికి పంపిణీ చేయనున్నామన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలోనూ ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటుచేసి ప్రతినెలా ప్రభుత్వం ఎలా అయితే పింఛను పంపిణీ చేస్తుందో అదే విధంగా ప్రతి వ్యాధిగ్రస్తుని ఇంటికి వెళ్లి పౌష్టికాహార కిట్లను పంచి, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో భాగస్వామ్యం కల్పించనున్నామన్నారు.కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో కె.మాధురి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ తిరుమల కుమార్, స్థానిక తహసీల్దార్ అరవింద్, ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, స్థానిక నాయకులు ఎ.రమేష్ రెడ్డి, బి.పీక్యా నాయక్, భీమా నాయక్, రాంప్రసాద్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రావు, వెరుకూరి రాజేశ్వరావు, ఆర్.వీరారెడ్డి, ఆర్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభం





**సూళ్లూరుపేట:** ఫ్లెమింగో ఫెస్టివల్--2026 శనివారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమైంది. సూళ్లూరుపేట ప్రవేశద్వారం (హోలీ క్రాస్ సర్కిల్) నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్చ్ వరకు నిర్వహించిన భారీ ఊరేగింపు, శోభాయాత్ర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ శోభాయాత్రను సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. డప్పు కళాకారుల నృత్యాలు, సన్నాయి మేళాల మధుర స్వరాలు, కోలాటాలు, పంబలోళ్ళ ప్రదర్శనలు, రంగురంగుల విచిత్ర వేషధారణలు శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అర్జున--దుర్యోధన, ఆంజనేయ, నరసింహస్వామి, హరిదాసుల పాత్రధారులు తమ కళారూపాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. శోభాయాత్రలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పాల్గొని ఉత్సవ శోభను మరింత పెంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, మునిసిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ చిన్నయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. వలస పక్షుల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ, పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్--2026 సూళ్లూరుపేటను ఉత్సవ వాతావరణంతో నింపింది.

## బీవీపాలెంలో పక్షుల పండుగ సందడి

**బోటింగ్‌తో ఉల్లాసం..**

**వసతులతో ఆకట్టుకున్న ఫ్లెమింగో ఫెస్టివల్--2026**





**తడ:** ఫ్లెమింగో ఫెస్టివల్ 2026లో భాగంగా తడ మండలం బీవీ పాలెం వద్ద పక్షుల పండుగ కోలాహలంగా సాగుతోంది. ఫెస్టివల్‌ను వీక్షించేందుకు పెద్ద ఎత్తున సందర్శకులు తరలివచ్చి సందడి చేస్తున్నారు. ముఖ్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోటింగ్ సౌకర్యంతో సందర్శకులు ఉల్లాసంగా, ఉత్సాహంగా ప్రయాణిస్తూ పండుగ వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షితో కలిసి బీవీ పాలెంను సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలతో ముచ్చటించి, పర్యాటకులు, విద్యార్థులతో మాట్లాడి వారి అనుభూతులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఫ్లెమింగో ఫెస్టివల్--2026కు విచ్చేసే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. త్రాగునీరు, టాయిలెట్లు సహా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత బోటింగ్ సౌకర్యం కల్పించామని, 15 సంవత్సరాల పైబడిన వారికి అర్ధగంట బోటింగ్‌కు రూ.30 చార్జ్ మాత్రమే వసూలు చేస్తున్నామని వివరించారు. భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైఫ్ జాకెట్ ధరించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. అలాగే ఇరకం దీవికి వెళ్లి రావడానికి రూ.100 చార్జ్ నిర్ణయించామని, ఈ ఆదాయం టూరిజం అభివృద్ధి ద్వారా స్థానిక మత్స్యకార సంఘాలు, బోట్ నడుపు వారికి లబ్ధి చేకూరేలా వినియోగిస్తామని వెల్లడించారు. సందర్శకుల సౌకర్యార్థం ఉచిత బస్సుల ఏర్పాట్లు కూడా చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం స్థానిక ఎమ్మెల్యేతో కలిసి సమన్వయంతో ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా బీవీ పాలెం వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేయగా, అవి సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ శాంతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, మత్స్యశాఖ ఏడీ ప్రసాద్, తడ తహసీల్దార్ శరత్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.